కలం నిఘా
తెలుగు దినపత్రిక
WWW.KALAMNIGHA.COM
హైదరాబాద్ సోమవారం 25 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 236, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ఇస్లామాబాద్‌లో లాక్ డౌన్

ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదల చేయాలని కోరుతూ భారీ నిరసనలు

ఇస్లామాబాద్, నవంబర్ 24 (నిఘా న్యూస్): పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో లాక్ డౌన్ విధించారు. రాజకీయ కారణాలతో కఠిన ఆంక్షలు విధిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆంక్షల సమయంలో ఎవరూ బయట తిరగొద్దని సూచిస్తున్నారు. పాక్ మాజీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ ను జైలు నుండి విడుదల చేయాలని కోరుతూ ఆయన మద్దతుదారులు అందోళనలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా లాక్ డౌన్ విధించారు.

నటుడు అలీకి నోటీసులు

ఫామ్ హౌస్‌లో అక్రమ నిర్మాణాలు

హైదరాబాద్ నవంబర్ 24 (నిఘా న్యూస్): టాలీవుడ్ యాక్టర్ అలీకి వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎక్‌మామిడి పరిధిలో వ్యవసాయ భూమి ఉంది. ఆయన ఫ్యామిలీతో కలిసి తరుచుగా అక్కడకు వెళ్తుంటారు. అక్కడ తాజాగా పర్మిషన్ లేకుండా ఫామ్ హౌస్ నిర్మాణాలు చేస్తున్నారని అధికారులకు ..మిగతా 2లో

ఈనెల 29న బీఆర్ఎస్ దీక్షా దివస్

తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని సంతకం కేసీఆర్

- రేపు అన్ని జిల్లాలలో దీక్షా దివస్ సన్నాహక సమావేశం
- కాంగ్రెస్ కబంధ హస్తాల నుండి తెలంగాణను కాపాడుకోవాలి
- 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్షతో మలుపు తిరిగిన ఉద్యమం
- అన్ని జిల్లా కేంద్రాలలో ఘనంగా దీక్షా దివస్
- కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని తెగువను ప్రదర్శించిన కెసిఆర్
- రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా బిఆర్ఎస్ కార్యాచరణ
- డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగింపు
- తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్

హైదరాబాద్ నవంబర్ 24 (నిఘా న్యూస్): కాంగ్రెస్ కబంధహస్తాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాలని మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైంది అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్‌ది చెరగని ముద్ర అని అన్నారు. 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ దీక్షతో తెలంగాణ ఉద్యమం మలపు తిరిగిందన్నారు. కేసీఆర్ దీక్ష తెలంగాణపై చెరగని ముద్ర వేసిందని గుర్తు చేశారు. నవంబర్ 29వ తేదీన 33 జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన నాయకులు కేసీఆర్ అని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్ర పై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. మహోజ్వల ఉద్యమానికి మలుపు తిప్పిన రోజు 2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష మహోజ్వల ..మిగతా 2లో

అదానీ లంచాలపై... పార్లమెంట్‌లో చర్చించాలి

అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాండ్

నేటి నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ నవంబర్ 24 (నిఘా న్యూస్): పార్లమెంట్ శీతాకాల సమావేశం సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. అయితే, అదానీ గ్రూప్‌పై లంచం ఆరోపణలపై చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాడ్ చేసింది. శీతాకాల సమావేశాల్లో విపక్షాలు ఈ అంశంపై చర్చకు పట్టుపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో సమావేశాలు స్తంభించే అవకాశం ఉండగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీకి కొత్త ఊరటనిచ్చాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, శివసేన, బీజేడీ తదితర పార్టీల నేతలు సమావేశానికి హాజరయ్యారు. శీతాకాల సమావేశాలు సోమవారం నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు, మణిపూర్ హింసాకాండపై చర్చకు డిమాండ్ చేసే అవకాశం ఉన్నది. ఇప్పటికే పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికా ఆరోపణలపై ప్రతిపక్షాలు కేంద్రంపై విరుచుకుపడుతున్నాయి. గౌతమ్ అదానీ కేసుపై పార్లమెంట్ సంయుక్త కమిటీతో విచారణ జరిపించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సమావేశానంతరం కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మాట్లాడుతూ అదానీ లంచాల కుంభకోణంపై సమావేశంలో చర్చకు అనుమతించాలని తమ పార్టీ ప్రభుత్వాన్ని కోరిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చించేందుకు ..మిగతా 2లో

యువతలో నాయకత్వం సేవాతత్వం ఎదగాలి

ఎన్‌సీసీలో తన అనుభవాలను గుర్తుచేసుకున్న మోదీ

ఎన్‌సీసీ దినోత్సవం సందర్భంగా ప్రధాని మన్ కీ బాత్

న్యూఢిల్లీ నవంబర్ 24 (నిఘా న్యూస్): యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆదివారం ప్రసారమైన 116వ 'మన్ కీ బాత్'ఎపిసోడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీసీ డే సందర్భంగా మాట్లాడిన ఆయన తాను క్యాడెట్‌గా ఉన్న సమయంలోని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ రోజు ఎన్‌సీసీ దినోత్సవం. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజు. ఎన్‌సీసీ పేరు వినగానే మనందరికీ మన కాలేజీ, ..మిగతా 2లో

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్

గత ప్రభుత్వ బకాయిలు రూ.6,500 కోట్లు

దశలవారీగా బకాయిల చెల్లింపు

సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేయాలని ఆదేశం: మంత్రి నారా లోకేశ్

2

2

శాసనసభా పక్ష నేతగా

హేమంత్ సోరెన్

28న ప్రమాణం చేసే ఛాన్స్!

2

నేడు మళ్ళీ

ఢిల్లీకి రేవంత్

విద్యార్థుల చదువులను పాడు చేస్తున్న చంద్రబాబు

అమ్మకు వందనం, ఫీజు రీయంబర్స్ మెంట్, వసతి దీవెన

డబ్బులు వెంటనే విడుదల చేయాలి

డిసెంబర్ నాటికి 3,900 కోట్ల బకాయిలు: వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్

అమరావతి నవంబర్ 24 (నిఘా న్యూస్): అమ్మకు వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన డబ్బులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. నిధులు విడుదలచేయకుండా విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను పిల్లల చదువులకు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. విద్యార్థులపై కక్షకట్టినట్టు సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం తనకు ఆవేదన కలిగించిందన్నారు. చంద్రబాబు ..మిగతా 2లో

ఈనెల 29న విశాఖకు

మోడీ రాక

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై

కలెక్టర్, ప్రజా ప్రతినిధుల సమీక్ష

విశాఖపట్నం నవంబర్ 24 (నిఘా న్యూస్): ఈ నెల 29వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దాదాపు ఖరారైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ..మిగతా 2లో

కుల గణనపై

భట్టి సమీక్ష

పారదర్శకంగా చోటు లేకుండా

డేటా ఎంట్రీ నిర్వహించాలని ఆదేశం

హైదరాబాద్/జార్ఖండ్ నవంబర్ 24 (నిఘా న్యూస్): సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుంది. డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైనది. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకండి' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క అధికారులను ఆదేశించారు. ఇవాళ ఉదయం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచీ నుంచి సమగ్ర కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని ఉన్నతాధికారులు, ..మిగతా 2లో

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి

విగ్రహావిష్కరణ

సచివాలయంలో నిర్మాణ పనులు పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంకలను ఆహ్వానిస్తామని రేవంత్ వెల్లడి

హైదరాబాద్ నవంబర్ 24 (నిఘా న్యూస్): తెలంగాణ ఇచ్చిన పార్టీ అయినప్పటికీ, పదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ..మిగతా 2లో

2

ఐపీఎల్ వేలం.. రిషభ్ పంత్‌కు చరిత్రలోనే అత్యధిక ధర

రూ.27 కోట్లకు సొంతం చేసుకున్న లఖ్‌నవూ

జైల్లో లగచర్ల రైతులను కలిసిన

మానవ హక్కుల సంఘం సభ్యులు

హైదరాబాద్ నవంబర్ 24 (నిఘా న్యూస్): వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు రైతుల్ని అరెస్ట్ చేయగా ప్రస్తుతం వారు సంగారెడ్డి జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. వీరిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ బృందం ..మిగతా 2లో

2

లంచం కేసుపై

వివరణ ఇవ్వండి

గౌతమ్ అదానీ, సాగర్ అదానీకి ఎస్ఈసీ ఆదేశం

ఐపీఎల్ వేలం.. రిషభ్ పంత్‌కు చరిత్రలోనే అత్యధిక ధర

న్యూఢిల్లీ నవంబర్ 24 (నిఘా న్యూస్): ఐపీఎల్ వేలంలో భారత యువ ఆటగాడు రిషభ్ పంత్‌పై కాసుల వర్షం కురిసింది. అతను ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర దక్కించుకున్న ఆటగాడిగా నిలిచాడు. లఖ్‌నవూ ఏకంగా రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. పంత్ కోసం లఖ్‌నవూ, బెంగళూరు తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు లఖ్‌నవూ రికార్డు ధరకు అతడిని దక్కించుకుంది. టీమ్‌ఇండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా భారీ ధర పలికాడు. శ్రేయస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు సొంతం చేసుకుంది. కనీస ధర రూ.2 కోట్లు ఉన్న అతడి కోసం కోల్‌కతా, దిల్లీ పోటీపడ్డాయి. తర్వాత పంజాబ్ రేసులోకి వచ్చింది. చివరకు రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. టీమ్‌ఇండియా పేస్ ఆల్‌రౌండర్ వెంకటేశ్ కూడా భారీ ధర పలికాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్ వెంకటేశ్ అయ్యర్‌ని తిరిగి దక్కించుకుంది. అతడి కోసం కోల్‌కతా ఏకంగా రూ.23.75 కోట్లు వెచ్చించింది. ఆర్సీబీ, కేకేఆర్ అయ్యర్ కోసం పోటీ పడ్డాయి. కనీస ధర రూ.2 కోట్లు ఉన్న భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను రూ.18 కోట్లకు పంజాబ్ కింగ్స్ దక్కించుకుంది. మొదట్లో చెన్నై సూపర్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం తీవ్రంగా పోటీ పడ్డాయి. మధ్యలో గుజరాత్, బెంగళూరు, రాజస్థాన్ కూడా అతడి కోసం బిడ్ వేశాయి. ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ రంగంలోకి దిగాయి. చివరకు ఆర్‌టీఎమ్ కార్డును ప్రయోగించి పంజాబ్ రూ.18 కోట్లకు అర్ష్‌దీప్‌ను సొంతం చేసుకుంది.

నేడు మళ్ళీ ఢిల్లీకి రేవంత్

హైదరాబాద్ నవంబర్ 24 (నిఘా న్యూస్): ప్రజాపాలన ప్రజా ఉత్సవాలకు హాజరుకావాలని ఏఐసీసీ పెద్దలను కోరనున్నట్లు సమాచారం. సెక్రటేరియట్లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్న రేవంత్. కార్పొరేషన్ పదవులు , మంత్రి వర్గ విస్తరణపై చర్చించనున్న సీఎం. మహారాష్ట్రలో పెద్దగా ఇంపాక్ట్ చేయలేకపోయిన రేవంత్ రెడ్డి పాలన. దీంతో మహారాష్ట్ర ఓటమికి కారణం రేవంత్ రెడ్డి అని సీరియస్‌గా ఉన్న అధిష్టానం.

లంచం కేసుపై వివరణ ఇవ్వండి

న్యూఢిల్లీ నవంబర్ 24 (నిఘా న్యూస్): సోలార్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి లంచాలు ఇచ్చినట్టు అమెరికాలో నమోదైన కేసుపై వివరణ ఇవ్వాలని యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్‌లకు సమన్లు పంపింది. సోలార్ ప్రాజెక్టుల కోసం మనదేశంలోని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు 265 మిలియన్లు (రూ. 2,200 కోట్లు) లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించినట్టు కేసు నమోదయింది. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫార్మ్ నివాసానికి, అదే నగరంలోని ఆయన మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి సమన్లు వచ్చాయి. సమాధానం ఇవ్వడానికి 21 రోజుల గడువు ఉంటుంది. న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ద్వారా నవంబర్ 21న నోటీసులు వెళ్లాయి. నోటీసులకు స్పందించడంలో విఫలమైతే తీర్పు వ్యతిరేకంగా ఉండొచ్చని కమిషన్ హెచ్చరించింది. కోర్టులో కూడా వివరణ దాఖలు చేయాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే, అదానీ గ్రూపునకు చెందిన 11 లిస్టెడ్ కంపెనీలతో ఏ ఒక్కటీ తప్పు చేయలేదని సంస్థ సీఎఫ్ఓ జుగేషిందర్ రాబీ సింగ్ అన్నారు. ఏ ఒక్క కంపెనీపైనా అమెరికాలో కేసు ఉండబోదని స్పష్టం చేశారు.

అదానీ లంచాలపై... పార్లమెంట్‌లో చర్చించాలి

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటైన జేపీసీ శీతాకాల సమావేశాల మొదటి వారం చివరిలో తన నివేదికను సమర్పించే అవకాశం ఉన్నది. జేపీసీలో చేరిన విపక్ష ఎంపీలు నివేదిక సమర్పించేందుకు మరింత సమయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 26న సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పంజాబ్ కోర్టుల సవరణ బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ఇండియన్ పోర్ట్స్ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ సమావేశానికి 30 రాజకీయ పార్టీలకు చెందిన 42 మంది నేతలు హాజరయ్యారన్నారు. కొన్ని అంశాలపై నేతలు చర్చించాలన్నారు. కానీ, లోక్‌సభ, రాజ్యసభలో మంచి చర్చ జరగాలని కోరుకుంటున్నామన్నారు. ఏ అంశంపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

యువతలో నాయకత్వం సేవాతత్వం ఎదగాలి

మొదటి పేజీ తరువాయి...

అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తుంటాయి. నేను కూడా ఎన్‌సీసీ క్యాడెట్‌నే. ఆ సమయంలో నేను పొందిన అనుభవం నాకెంతో అమూల్యమైంది. పూర్తి విశ్వాసంతో ఈ మాట మీకు చెబుతున్నాను. యువతలో క్రమశిక్షణ, సేవా గుణాన్ని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించడంలో దీని పాత్ర కీలకం అని ప్రధాని వ్యాఖ్యానించారు. గయానాలో తన పర్యటన గురించి మోదీ ప్రస్తావించారు. భారత్‌కు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న గయానాలో ఒక మినీ భారత్ ఉంది. కూలీ పనుల కోసం 180 ఏళ్ల క్రితం ఎంతోమంది భారతీయులను అక్కడికి తీసుకెళ్లారు. అయితే, నేడు విద్య, రాజకీయాలు, సంస్కృతి, వ్యాపారం ఇలా ఎన్నో రంగాల్లో భారత మూలాలున్న వ్యక్తులు తమదైన ముద్ర వేస్తున్నారు. ఆయా రంగాల్లో నాయకత్వం వహిస్తున్నారు. గయానా అధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ కూడా భారత్ సంతతి వ్యక్తే. దేశ వారసత్వం పట్ల గర్వపడేలా చేస్తున్నారని కొనియాడారు. మరోవైపు స్లోవేకియాలో కూడా భారత్ సంస్కృతి పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన ఉపనిషత్తులు తొలిసారిగా వారి భాషలోకి అనువాదం జరిగాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కోట్లాది మంది హృదయాల్లో మన దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల ఉన్న అభిమానం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు.

ఈనెల 29న బీఆర్ఎస్ దీక్షా దివస్

మొదటి పేజీ తరువాయి...

ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్ చెప్పారు. నవంబర్ 29, 2009 స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినమన్నారు. మూడు కోట్ల తెంగాణ ప్రజలు ముక్త కంఠంతో మా తెలంగాణ మాకు కావాలని నినదించారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అని తెగువను ప్రదర్శించిన నాయకుడికి అండగా నిలబడ్డారు. అందర్నీ మెప్పించి ఒప్పించి, దేశ రాజకీయ వ్యవస్థను, రాష్ట్రంలో ఉండే రాజకీయ వ్యవస్థను కులమతాలకు అతీతంగా కలిపింది దీక్షా దివస్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ నెల 29న 33 జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్షా దివస్ నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వం, ఉద్యమంలో కానీ, పరిపాలనలో కానీ చెరగని ముద్ర వేసిందన్నారు. రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా కదం తొక్కుతామన్నారు. 29న దీక్షా దివస్‌తో పార్టీ శ్రేణులు కదం తొక్కాలని విజ్ఞప్తి చేశారు. అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇంచార్జిలుగా నియమించామని, ఈ నెల 26న ప్రతి జిల్లాలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సన్నాహాక సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 9న మేడ్చల్ లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో దీక్షా దివస్ ముగిస్తామని తెలిపారు. తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతూ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.

29న నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం

ఈ నెల 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని, ఇందులో భాగంగా నిమ్స్ హాస్పిటల్ లో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర కూడా ఎంతో ఘనమైందని, నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడంతో అక్కడ కదన రంగంగా మారిపోయందని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన నిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి కాపాడుకుందాం.

సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిధ్రమైన పరిస్థితి ఏర్పడిందని, మళ్లీ ఇవాళ ఆ పరిస్థితితులు తిరిగి కనబడుతున్నాయని అన్నారు. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన పరిస్థితి కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు ఢిల్లీ పార్టీ మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తిరిగి తెలంగాణలో బతుకు అంధకారమైందని అన్నారు.

ఈనెల 29న విశాఖకు మోడీ రాక

మొదటి పేజీ తరువాయి...

ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం సమావేశం నిర్వహించారు. రోడ్ షో నిర్వహణ, ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సభ నిర్వహణ, ప్రజల సీటింగ్ ఏర్పాట్లు, రవాణా సదుపాయం తదితర అంశాలపై విశాఖపట్టణం ఎంపీ ఎం. శ్రీభరత్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వీఐపీల రాక, ప్రధాన మంత్రికి స్వాగతం ఏర్పాట్లు, రోడ్ షో, ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర కనీస వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన అంశాలపై ముందుగా జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారని, వారు ఉండేందుకు బస ఏర్పాట్లను వెల్లడించారు. గవర్నర్ నోవొటెల్, ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్ హౌస్ లో ఉండేందుకు ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం ప్రధాన మంత్రి ఐఎన్ఎస్ డేగాకు చేరుకొని అక్కడ నుంచి రోడ్డు మార్గం లేదా వాయు మార్గం ద్వారా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని వివరించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, పూర్తైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఎయిర్ పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా వచ్చినట్లయితే టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు ప్రధాని రోడ్ షో ఉండొచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రాథమికంగా జిల్లా యంత్రాంగం నుంచి చర్యలు చేపడతున్నట్లు ప్రజా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ప్రధాని పర్యటన షెడ్యూల్

ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం విశాఖపట్టణం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభ, రోడ్ షో పర్యటన సందర్భంగా ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3.40 గంటలకు వాయు మార్గం ద్వారా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా కాన్వెంట్ జంక్షన్, రైల్వే స్టేషన్, సంపత్ వినాయక్ టెంపుల్, టైకూన్, సిరిపురం జంక్షన్ మీదుగా ఎస్పీ బంగ్లా రోడ్డు నుంచి ప్రధాన వేదిక వద్దకు 4.40 గంటలకు వస్తారు. ఈ క్రమంలో టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు 500 మీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ప్రధాని బహిరంగ సభకు చేరుకుంటారు. అక్కడ నిర్దేశించి కార్యక్రమంలో 4.45 నుంచి 5.00 గంటల వరకు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో కలిసి వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగాల అనంతరం 5.25 నుంచి 5.43 గంటలకు ప్రధాన మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. తదుపరి 5.45 గంటలకు సభా వేదిక నుంచి ఎయిర్ పోర్టుకు తిరుగుపయనమవుతారు. ఈ సమీక్షలో పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులను పాడు చేస్తున్న చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి...

రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందన్న జగన్, ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారన్నారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియం, 3వ తరగతి నుంచి టోఫెల్, సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, ఐబీ తొలగించారన్నారు. 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు-నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసి 1-12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారన్నారు. ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు దాటినా పైసా విడుదల చేయలేదు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువులు చదువుతున్నవారినీ తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారని ఆక్షేపించారు. జనవరి-మార్చి త్రైమాసికానికి సంబంధించి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు మొత్తాన్ని ఎన్నికల పేరుతో ఇవ్వకుండా కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేసి ఆపేశారన్నారు. 2 వేల 800 కోట్ల రూపాయలకుపైగా ఫీజులు రీయింబర్స్ నిధులు, మరో రూ.1,100 కోట్లు వసతిదీవెన బకాయిలు కలిపి మొత్తంగా డిసెంబర్ నాటికి 3 వేల 900 కోట్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వచ్చి 5 నెలలు దాటినా పైసా విడుదల చేయలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకూడదని, దీనిపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చించాలని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంపైనా చర్చ జరగాలన్నారు. పార్లమెంట్‌లో అన్ని పార్టీలు చర్చించి డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. సోషల్ మీడియా కార్యకర్తలను దారుణంగా హింసిస్తున్నారని ఆరోపించారు.

విద్యా వ్యవస్థను భష్టు పట్టించిన జగన్

అమరావతి నవంబర్ 24 (నిఘా న్యూస్): ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు గుప్పిస్తూ ఎక్స్‌లో వేదికగా మండిపడ్డారు. చిన్న పిల్లల చిక్కీలు, గుడ్లు, మొదలుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వరకు గత ప్రభుత్వ బకాయిలు అక్షరాలా రూ.6,500 కోట్లు అని లోకేష్ తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో జగన్ ఫుట్‌బాల్ ఆడారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వల్లించడం మీకే చెల్లిందని, విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో రూ.3500 కోట్ల బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు మీ నిర్వాకాన్ని విద్యార్థులు నా దృష్టికి తీసుకొచ్చారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని సమస్యను పరిష్కరించామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను వాయిదాల వారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను వెంటనే అందజేయాలని కళాశాలలకు ఆదేశించినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము నేరుగా కాలేజీలకే చెల్లించాలని ఇటీవల నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గత ఐదేళ్లలో జగన్ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారని, నాడు-నేడు అంటూ పబ్లిసిటీ పీక్‌కు తీసుకెళ్లారు కానీ విషయం వీక్ అని తేలిందని ఎద్దేవ చేశారు. అనాలోచిత, అవినీతి విధానాల కారణంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగు లక్షల మంది విద్యార్థులు తగ్గారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం వల్ల భ్రష్టు పట్టిన విద్యారంగాన్ని గాడిన పెట్టడం మా బాధ్యత అన్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని ఒక్కొక్కటిగా సరిచేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం అని లోకేష్ అన్నారు. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డిఎస్సీతో భర్తీచేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం అని వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో ఏపీ విద్యా రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలని చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, మీలాంటి వాళ్లు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా విద్యా సంస్కరణల విషయంలో మా అడుగు ముందుకే అని లోకేష్ అన్నారు.

శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్

రాంచీ, నవంబర్ 24 (నిఘా న్యూస్): జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన సీఎం, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆదివారం ఆయన గవర్నర్ సంతోష్ గంగ్వార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్‌కు రాజీనామాను సమర్పించారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఇండియా కూటమి ఎమ్మెల్యేల మద్దతు లేఖను సమర్పించారు. సోరెన్ వెంట కూటమి నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 28న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. కూటమి తరఫున ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించామన్నారు. రాజీనామాను గవర్నర్‌కు సమర్పించానన్నారు. గవర్నర్ తనకు తాత్కాలిక సీఎంగా బాధ్యతలు అప్పగించారన్నారు. అంతకు ముందు ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయనను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు మద్దతు ప్రకటించారన్నారు. హేమంత్ సోరెన్‌ను జార్ఖండ్ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారని కాంగ్రెస్ నాయకుడు సుబోధ్‌కాంత్ సహాయ్ తెలిపారు. ఆయన 28న సీఎంగా ప్రమాణం చేసే అవకాశం ఉన్నది. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ నేతృత్వంలోని కూటమి మూడింట రెండొంతుల మెజారిటీ సాధించింది. 81 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో కూటమి 56 స్థానాలు గెలిచింది. ప్రతిపక్ష బీజేపీకి కేవలం 24 సీట్లే దక్కాయి.

నటుడు అలీకి నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

ఫిర్యాదు అందాయి. దీంతో అలీకి గ్రామ కార్యదర్శి శోభారాణి నోటీసులు జారీ చేశారు. నిర్మాణాలు ఆపివేయాలని సూచించారు. ఎక్‌మామిడి రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 345లోని ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలకు సంబంధించి డాక్యూమెంట్స్ సబ్మిట్ చేసి పర్మిషన్స్ తీసుకోవాలని ఈ నెల 5న అలీకి నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. ఆయన రెస్పాండ్ కాక పోవడంతో మరోసారి పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. సంబంధిత డాక్యూమెంట్స్ సమర్పించి అనుమతులు పొందాలని సూచించారు. లేని పక్షంలో పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని అందులో పేర్కొన్నారు. వ్యయసాయ క్షేత్రంలో పని చేసే వారికి నోటీసులు అందించామని సెక్రటరీ తెలిపారు. ఈ నోటీసులు అందుకున్న నేపథ్యంలో అలీ కూడా రిప్లై ఇవ్వడానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధి, ప్రియాంక గాంధీని ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు అదే అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం. గత సంవత్సరం డిసెంబర్ 7న ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సోనియా, రాహుల్, ప్రియాంక హాజరయ్యారు. ఇప్పుడు కూడా వారినే ఆహ్వానించాలని భావిస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహావిష్కరణను ఘనంగా నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోనియా గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరించాలని భావిస్తున్నారు. ఆ తర్వాత సభ నిర్వహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డికి షాకిచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అలాగే ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో స్క్రీన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. సోనియా గాంధీ అనారోగ్యం కారణంగా ఇక్కడి వస్తారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది. శనివారం సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం వద్ద జరుగుతున్న తెలంగాణ తల్లి పనులను పరిశీలించారు. కూలీలతో అప్యాయంగా మాట్లాడారు. పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలు అడిగారు. కాగా డిసెంబర్ 9కి ఒక ప్రత్యేకత ఉంది. ఆ రోజు తెలంగాణ ప్రకటిస్తూ 2009 డిసెంబర్ 9న యూపీఏ ప్రకటన చేసింది. అది కాకుండా ఆ రోజు సోనియా గాంధీ పుట్టిన రోజు కూడా, అందుకే డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయాలని నిర్ణయించారు.

కుల గణనపై భట్టి సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కలెక్టర్లుకు పలు సూచనలు చేశారు. సర్వేదశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపో వడం వంటి కొన్ని సమస్యలు తలెత్తా యన్నారు. కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధీకరించుకోవాలని, వారిని అందు బాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ. ప్రణాళిక రూపొందిం చడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

జైల్లో లగచర్ల రైతులను కలిసిన మానవ హక్కుల సంఘం సభ్యులు

మొదటి పేజీ తరువాయి...

కలిసింది. 8 మంది సభ్యులతో కూడిన బృందం జైలుకు చేరుకొని రైతులతో మాట్లాడారు. ఈ కేసులో ఏ 2 నిందితుడు సురేష్ సహా 19 మంది నిందితులు సంగారెడ్డి జిల్లా జైలులో ఉండగా వారిని కలిశారు. శనివారం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న 8 మంది సభ్యులతో కూడిన జాతీయ మానవ హక్కుల బృందం ఆదివారం ఉదయం నేరుగా సంగారెడ్డి జైలుకు వెళ్లింది. అక్కడ ఖైదీలుగా ఉన్న రైతులను కలిసి, లగచర్ల ఘటనలో ఏ

ఉప్పల్ బస్ టెర్మినల్ ఎదురుగా యు ఎన్ ఓ మల్టీ క్లినిక్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి క్లినిక్‌లు రావడం సంతోషంగా ఉందన్నారు.

-ఉప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్):

శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు

ఉప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నాట్య గురువులు డాక్టర్ అర్ధనారీశ్వరం వెంకట్ జ్ఞాపకార్థం "దర్పణం ఎక్స్రెషన్స్" వారి కుమారులు రిత్విక్ వెంకట్ వారి శిష్య బృందం ప్రదర్శించి మెప్పించారు. గజాననయుతం, అంబపరకు, మిళిత సంగీత, జతిస్వరం, ధిమి ధిమి తక,మరకత మణిమయ, జాలరులు కురియగా ఓంకారం విన్నపాలు వినవలె, ధనశ్రీ తిల్లాన అంశాలను రిత్విక్ వెంకట్, ఛార్మీల వెంకట్, సౌమ్య తేజోమూర్తుల, జయ దుర్గ, ప్రణవి, శివాని, శ్రేయాంశిక, వినూత్న, వినిష, అన్విక మొదలైన వారు ప్రదర్శించారు.

టిడబ్ల్యూజేఎఫ్ నేతకు గీతా నగర్ వాకర్స్ సన్మానం

మల్కాజిగిరి, నవంబర్ 24 (నిఘా న్యూస్): మల్కాజిగిరి నియోజక వర్గం జర్నలిస్ట్ యూనియన్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మల్లేష్ గౌడ్ కు గీతానగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందలు తెలిపారు. ఆదివారం పత్యేక కార్యక్రమం నిర్వహించి ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కాలనీ అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. ఆయనతో ఉన్న అనుబంధాలను పంచుకున్నారు. దిగజారుతున్న మీడియా విలువలను కాపెండేందుకు జర్నలిస్టు యూనియన్లు కృషి చేయాలని కోరారు. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రతతో పాటు ప్రజల పక్షాన, వారి సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ కృషి చేస్తదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సీనియర్ నాయకులు అంకమ రావు, పవన్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, కృష్ణయ్య, అబ్రహం, రాము, సుధాకర్, ప్రవీణ్, శివారెడ్డి, అయూబ్, నరేందర్,సర్వేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

226వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి



ఉప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 226వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఉప్పల్ వ్యవస్థాపక అధ్యక్షుడు గందమల్ల చంద్రశేఖర్ ఆదివారం జ్ఞాన పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు, కోశాధికారి రాపోలు రవి, ఉపాధ్యక్షులు ఏసూరి బలపోచి, గందమల్ల చంద్రశేఖర్, నాగోల్ రమేష్, బొప్పెన శ్రీధర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రెండు లక్షల సాయం

ఏ ఆండ్ ఎం టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియషన్

బాలాపూర్, నవంబర్ 24 (నిఘా న్యూస్): అకాల మరణం చెందిన దద్దంజన్ నరేష్ కుమార్ కుటుంబ సభ్యులకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లేలగూడ పరిధిలోని ఏఆండ్ ఎం టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియషన్ తరపున కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రెండు లక్షల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్ పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు పొరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వీరు రెడ్డి, రమణ్, ఏఆండ్ ఎం టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియషన్ అధ్యక్షుడు అంబోజీ నరేందర్ యాదవ్, వైస్ ప్రెసడెంట్ కే సతీష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ యస్ విష్ణు వర్ధన్ రెడ్డి, ట్రెజర్ ఎం.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో వసతుల కల్పనకు కృషి

చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల

చిలుకానగర్, నవంబర్ 24 (నిఘా న్యూస్): చిల్కానగర్ డివిజన్లోని ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియంలో వసతులు ఏర్పాటు చేయాలని వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారులు కార్పొరేటర్ బన్నాల గీతను కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత అడిషనల్ కమిషనర్ స్పోర్ట్స్ యాదగిరి రావుతో మాట్లాడుతూ ఉప్పల్ ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంలో వసతులు ఏర్పాటు చేయాలని కోరుతూ వారిని స్టేడియాన్ని సందర్శించాల్సిందిగా కోరడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు, స్పోర్ట్స్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి తో కలిసి పాడైపోయిన మాట్ నీ, నూతన లైట్లు ఏర్పాటు చేయాలని, విండో గ్లాసెస్ విరిగి పోయాయని విండో కర్టన్స్ మార్చాలని బాత్రూంలు మెయింటెనెన్స్ సరిగా చేయట్లేదని, పావురాలు స్టేడియంలోకి రాకుండా వెంటిలేటర్ కి నెట్టు ఏర్పాటు చేయాలని క్రీడాకారులు అడిషనల్ కమిషనర్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాల బాగా పాడైపోయి శిథిలావస్థకు చేరిన పరికరాలను మార్చాలని, మెయింటెనెన్స్ సరిగ్గా చేయట్లేదని, మైదానంలో ఉన్న టాయిలెట్స్‌ని కూడా మైంటైన్ చేసే విధంగా చూడాలని వాకర్స్ కోరారు. స్టేడియాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్న అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు ప్రతిపాదనలు తయారు చేసి పనులు త్వరత గతిన పూర్తి చేస్తానని క్రీడాకారులకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం బ్యాట్మెంటన్ స్టేడియంలో వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మేర కులస్తుల బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మేర బ్యాట్మెంటన్ టోర్నమెంట్ 2024 సీజన్- 2 ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమిపాలైతే అధైర్య పడవద్దని మళ్లీ రాణించేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. క్రీడలలో రాణించిన ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి అరుణ్ మేర, పెండ్యాల గిరిధర్, కొవ్వూరు చంద్రకాంత్, కొత్తపల్లి రమేష్, భాశెట్టి కుమార్, కుల పెద్దలు మేర తెలంగాణ రాష్ట్ర నాయకులు రుద్రంగి కరుణాకర్ మేర సింగ్ విష్ణు మేర

మునగాల రాము మేర, కొత్తకొండ కరుణాకర్ మేర తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

పెబ్బేరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన శేషయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. కుటుంబం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉందని తమకు మెరుగైన వైద్య చికిత్స చేయించుకునేందుకు తమకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వపరమైన 2 లక్షల 50 వేల రూపాయల విలువగల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసి ని ఆదివారం తిరుమల హిల్స్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు,పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్య శీలా రెడ్డి, కోటిరెడ్డి సురేష్ గౌడ్, సురేందర్ సాగర్,రంగాపురం సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి

చంద్రయ్య,బాపనపల్లి రమేష్, రంగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి

పెబ్బేరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు మండల పరిధిలోని సూగురు గ్రామంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వారి పొలాల్లోనే అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి,డైరెక్టర్ నరసింహ నాయుడు,సితార వెంకటేశ్వర్లు,యువ నాయకులు రాజేష్,స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకురాలు, యువకులు, హమాలీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ఈ నెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోండి

అంబర్ పేట, నవంబర్ 24 (నిఘా న్యూస్): అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలనుఅందజేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్ లు తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ 2023-24 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన వారు ఈ పురస్కారాలకు అర్హులనీ పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీలోగా విద్యార్థులు తాము ఉత్తీర్ణులైన మార్కుల మెమో, ఆధార్, కులం సర్టిఫికేట్లు జిరాక్స్ కాఫీలను తీసుకొని వచ్చి శివం రోడ్డు న్యూ ఆజం కాంప్లెక్స్ లోని సంఘం కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. డిసెంబర్ 1వ తేదీన ఉస్మానియా యూనివర్శిటీ లోని ప్యాకల్టీ క్లబ్ లో నిర్వహించే కార్తీక మాన వన భోజనాల కార్యక్రమం సందర్భంగా ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నామని వెల్లడించారు. ఆసక్తి గల వారు సెల్ ఫోన్ 9391396698 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారుడు పుట్ట పాండురంగయ్య, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దబొమ్మ మధుసూధన్, కార్యదర్శి గంగిశెట్టి మల్లేష్, సభ్యులు ఆవుల రాములు, రాజేందర్ నాగుల, డివిజన్ అధ్యక్షులు పెద్దబొమ్మ దామోదర్, ఇడెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దుర్గా మల్లేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కాప్రా, నవంబర్ 24 (నిఘా న్యూస్): కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధి జై జవాన్ కాలనీ లోని దుర్గ మల్లేశ్వర స్వామి దేవాలయం లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం హంపి పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మాజీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మనెమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషనల్ హబ్‌లో వనపర్తికి స్థానం

హర్షం వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్

పెబ్బేరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): రాష్ట్రంలో తొలివిడతగా ఏర్పాటు చేయనున్న ఎడ్యుకేషనల్ హబ్‌లలో వనపర్తికి స్థానం కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంపై ఉన్న అభిమానంతో ఎమ్మెల్యే కృషితో వనపర్తి జిల్లాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదివారం పెబ్బేరు మండల యువ కాంగ్రెస్ నాయకులు మంగరాయి రాజేష్ ఎమ్మెల్యే మేఘారెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డికి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ విద్యా ప్రతిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరిటాలో మరో అద్భుతం ఆవిష్కృతమైందని అన్నారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

సీఎం సహాయ నిధి పేదలకు కొండంత భరోసా

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి

పెబ్బేరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): పట్టణ కేంద్రంలో ఉమ్మడి మండలలకు సంబంధించిన 27 మంది వివిధ శస్త్ర చికిత్సలు చేసుకున్న బాధితులకు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పెబ్బేరు పట్టణ మండలం సంబంధించిన 3,22,500 లక్షల రూపాయలను శ్రీరంగాపూర్ మండలం సంబంధించి 3,43,400 రూపాయల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి,రామాపురం సహాదేవుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుల ఎల్లాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న మాలల పాదయాత్ర

అంబేద్కర్ ఇచ్చిన హక్కుల రక్షణ కోసం కదలిరండి

మల్కాజిగిరి, నవంబర్ 24 (నిఘా న్యూస్): డిసెంబర్ 1న మాలల మహా పాదయాత్ర, పెరేడ్ గ్రౌండ్ లో జరుగనున్న గర్జన విజయవంతం చేయాలని మల్కాజిగిరి మాలల సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారు కల్పించిన హక్కుల రక్షణ కోసం ఉద్యమిస్తాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్, ఎస్ఆర్ ప్రసాద్, బాబు సత్యనారాయణ చంద్రశేఖర్, సనాది శంకర్, యాదగిరి, కుమార్,ఇందిరా ప్రియదర్శిని, కన్నెమల నాగరాజు, మినా కుమారి,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ చేస్తున్న తీరును పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి, కమిషనర్ పి.సరస్వతి సిబ్బంది తదితరులు.

-బడంగ్ పేట, నవంబర్ 24 (నిఘా న్యూస్):

కరాటే మాస్టర్ విజయ్ కు ఘన సన్మానం

పెబ్బేరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): పెబ్బేరుకు చెందిన కుంగ్ ఫూ కరాటే మాస్టర్ నలవాల విజయ్ ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కషేఫోగు జాన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, కుంగ్ ఫూ కరాటే మాస్టారు సాయిరాంను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి కుంగ్ ఫూ కరాటే ఎంతో అవసరం అన్నారు. అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులకు కుంగ్ ఫూ కరాటే యుద్ధ విద్యలు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న మాస్టర్ విజయ్ ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులకు యుద్ధ విద్యలు నేర్పిస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు గాడిమూడి మన్యం, రాష్ట్ర నాయకులు స్వామి, మధు సుధన్ గౌడ్ కె.యం భాష, రంజిత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డిని పరామర్శించిన విప్ అడ్లూరి

ధర్మపురి, నవంబర్ 24 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బద్దం సంజీవరెడ్డికి ఆస్పత్రిలో తలకు శస్త్రచికిత్స జరిగి ఇంటి వద్ద ఉన్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం సంజీవరెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ గంగారెడ్డి ఉన్నారు.

రేమల్లె ఉపాధ్యాయునికి..

స్టేట్ బెస్ట్ సోషల్ స్టడీస్ టీచరు అవార్డు

బాపులపాడు, నవంబర్ 24 (నిఘా న్యూస్): సాంఘిక శాస్త్రాన్ని సమున్నత శాస్త్రంగా అభివృద్ధి చేయటానికై ఆంధ్ర ప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం (ఏ. పి.యస్.యస్.టి.ఎఫ్) 2017లో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడింది. ప్రతి సంవత్సరం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్రంలో ఉత్తమ సేవలు అందించిన 26 జిల్లాలలోని ఉపాధ్యాయులకు స్టేట్ బెస్ట్ సోషల్ స్టడీస్ టీచర్ అవార్డును ప్రధానం చేసి సత్కరిస్తుంది. ఈ సంవత్సరం ఏ.పి.యస్.యస్.టి.ఎఫ్.రాష్ట్ర కార్యవర్గం కృష్ణా జిల్లా నుండి బాపులపాడు మండలం, రేమల్లె గ్రామంలోని జెడ్.పి హైస్కూలు లోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న, ఏ.పి.యస్.యస్. టి.ఎఫ్ సభ్యునిగా సోషల్ స్టడీస్ కు దారపురెడ్డి భాస్కర్ రావు చేసిన సేవలకు గాను స్టేట్ బెస్ట్ సోషల్ టీచర్ గా ఎంపిక చేసి, విజయనగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.

శివనాథపాళెంలో కార్డెన్ సెర్చ్

శ్రీకాళహస్తి, నవంబర్ 24 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి ఆదేశాల మేరకు ఆదివారం తొట్టంబేడు మండలం శివనాథపాళెంలో బుచ్చినాయుడు కండ్రిగ సీఐ తిమ్మయ్య, శ్రీకాళహస్తి గ్రామీణ సీఐ రవినాయక్ నేతృత్వంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రాలు సరిగా లేని 14 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా పోలీసులు తెలియచేశారు. ఈ కార్డెన్ సెర్చ్ లో తొట్టంబేడు, శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

భావితరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని చాటుదాం

డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

వరంగల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారత రాజ్యాంగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి భావి తరాలకు రాజ్యాంగ స్ఫూర్తిని చాటుదామని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారం నిర్వహించారు. నవంబర్ 26, 2024 నుండి జనవరి 26 వరకు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడనిరాకరించిన మనుధర్మ శాస్త్రం స్థానంలో కుల మత లింగ తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సమానంగా స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం, సౌభ్రాతృత్వం, హక్కులు,అవకాశాలను భారత రాజ్యాంగం రూపంలో ప్రజలందరికీ సమాన అవకాశాలను మహనీయుడు భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించారని కొనియాడారు. ప్రస్తుతం మనువాదులు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలను తిప్పి కొడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాలన్నారు. 75 ఎండ్ల భారత రాజ్యాంగంలో ఇప్పటికీ దళితుల పరిస్థితి అద్వాన్నంగా ఉందని,అర్హులకు ఫించన్స్,భూమి ఉపాధి హామీ సంబంధించిన సమస్యలు, ఇండ్లు లేక, కనీస వసతులు లేక ఆర్దాకలితో అలమ టిస్తున్నారని, ప్రతిదినం సమస్యలు అణగారిన కులాలను వెంటాడుతున్నాయన్నారు. ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ ఆభయాస్తం పేరుతో అందించే పన్నెండు లక్షల రూపాయలను, ఇవ్వాలని ప్రతీ నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ కేంద్రంలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి బొతురాధ, మహిళా నేతలు భాగ్య, శశికళ, రేణుక, మరియ,సంధ్య, సునీత, రజిత,రమ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన విజయ వంతం చేయాలి

మాల మహానాడు

అధికార ప్రతినిధి బోడ బాబురావు

అడ్డగూడూరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండల కేంద్రంలో మాల మహానాడు అధికార ప్రతినిధి బోడ బాబురావు ఆధ్వర్యంలో డిసెంబర్ 1 న హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు అంటే మంచికి, వీరత్వానికి, మేధో సంపత్తికి ప్రతీక, అలాంటి మాలల మహోన్నతమైన చరిత్ర ఉండి జరుగుతున్న అన్యాయాన్ని ,అరాచకాలని అలాగే మాలల పై చేస్తున్న విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. మాలలు అంటే గిట్టని వాళ్ళు అసూయతో రగిలే వాళ్ళు ఈ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువ ఉందని, మాలల్లో ఐఖ్యత లేదని దుష్ప్రచారం చేసి, మాలలకు ప్రభుత్వం నుండి ఎలాంటివి దక్కకుండా చెసి అణిచివేయాలని చూస్తున్నారు. ఇది మన మాలల అస్థిత్వానికి ఉనికికి ప్రమాదం వాటిల్లుతుంది కావున డిసెంబర్ 1న మాలల సింహ గర్జను జయప్రదం చెయాలి మాలల ఐక్యతను కాపాడాలి. మాలలు ఏకమై ఈ కార్యక్రమాని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కుల యాదగిరి పట్టేటి యాదగిరి బోడ ముత్తయ్య, జక్కుల భాగ్య రావు, పట్టేటి యాదగిరి ఏసుదాసు, శ్రీను, రాజారావు,ఇమాన్యులు శ్రీను, ఎలిజాల కిష్టయ్య, ప్రకాశం, మేకల యాదగిరి, కురుమిళ్ళ భూషణం, సామేలు, స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల మైదానంలో మందు బాబుల అడ్డా

సీపీఐ పట్టణ కార్యదర్శి

అన్నల్ దాస్ గణేష్

సిరిసిల్ల, నవంబర్ 24 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా సీపీఐ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానం మందుబాబులకు అడ్డాగా మారింది ప్రతిరోజూ ప్రజలు ఉదయం పూట వాకింగ్ చేయడానికి వస్తుంటారని ముఖ్యంగా మహిళలు కూడా గ్రౌండ్ వస్తారు, ప్రహరీ గోడకు సంబంధించి మూడు ఎంట్రన్స్ లకు గేట్లు లేక పోవడంతో రాత్రిపూట మందుబాబులకు అడ్డాగా మారింది. మద్యం సీసాలు ఖాళీ గ్లాసులు పార్సిల్ కవర్లు అక్కడే పడేయడం వలన మైదానాన్ని చెత్తగా తయారు చేస్తున్నారని పేర్కొన్నారు.చాలా మంది పిల్లలు, పట్టణ ప్రజలు ఉదయం వాకింగ్ చేస్తూ నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే వాకింగ్ ట్రాక్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మునిపల్ పాలకవర్గం వెంటనే స్పందించి మూడు ఎంట్రన్స్ లకు గేట్లు బిగించేలా చర్యలు తీసుకోవాలని అలాగే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి గ్రౌండ్ లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల వినతి గుర్తించాలని సీపీఎం సిరిసిల్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ సీపీఎం సిరిసిల్ల పట్టణ కమిటీ సభ్యులు సిరిమల్లె సత్యం, ఒగ్గు గణేష్, జిందం కమలాకర్, బెజుగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ లో మాలల సింహగర్జన పోస్టర్ విడుదల

ఉప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగబోయే మాలల సింహగర్జన బహిరంగ సభ గోడ పత్రికను ఉప్పల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాస శేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని మాల సంఘాల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ అంబేద్కర్ సంకల్పంతో రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను, రిజర్వేషన్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి మాల వ్యక్తిపై ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో మాలల సంఖ్య తక్కువగా ఉందని ప్రత్యర్థుల అసత్య ఆరోపణలు ఖండిస్తూ, మాలలను రిజర్వేషన్లకు దూరం చేసే కుట్రలు తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. లక్షలాదిగా తరలి బహిరంగ సభను విజయవంతం చేసి మాలల సత్తా నిరూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్ భూషణ్, నీరుడు అంజన్ కుమార్, సుదర్శన్, గద్ద క్రాంతి, బింగి శ్రీనివాస్, నవీన్, పురుషోత్తం, వీర ,జానీ, గణేష్, వెంకటేష్, దామోదర్ మాస, అనిల్, సైదులు, శ్రీనివాస్, సుధాకర్, రాంబాబు, ప్రసాద్, మహేందర్ పి వెంకట్ ప్రసాద్, నరసింహ, మండ జితేందర్, ఎం.రఘువరన్, టీబీ బాలచందర్, సగరం నరేష్, బండార్ బిక్షపతి, గుండం నాగేందర్, కిరణ్, విజయ్ కుమార్, వెంకటేష్, పరపల్లి నరసింహ, తాళ్ల చెందు తదితరులు పాల్గొన్నారు.

మెట్రోరైల్ ను ఇస్నాపూర్ వరకు పొడిగించండి

- **కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎం.పి.రఘునందన్ రావు లకు వినతిపత్రం**
- **మెట్రోరైల్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్తన్న**

పటాన్ చేరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): మెట్రోరైల్ ను మియాపూర్ నుండి పటాన్ చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు విస్తరించాలని మెట్రోరైల్ సాధన సమితి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కే.సత్యనారాయణ అధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి , మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును విస్తరించాలని ప్రతిపాదించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీఓ లో పటాన్ చెరు వరకు మాత్రమే ప్రతిపాదించిందని సంగారెడ్డి జిల్లాకు లాభం జరగాలంటే పారిశ్రామిక వాడ ఇస్నాపూర్ పూర్ వరకు మెట్రోను పొడగించాల్సిందే అని మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేయడం ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే విధంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘురందన్ రావుని కోరడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించినట్టు మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు రుద్రారం శంకర్ , అబ్దుల్ బాసిత్, ఈర్ల రాజు ముదిరాజ్, మెట్టు శ్రీధర్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కమ్మవర్గం వన భోజనాలు

హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి

ఉప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏరియాలో కమ్మ సామాజిక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీ చైర్మెన్, శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వనభోజనాలు ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు. బిజీబిజీగా గడిపే ప్రతి ఒక్కరూ వనభోజనాల పేరుతో కలిసే అదృష్టం కలుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టిఆర్ఎస్ నాయకులు, కమ్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విమానాశ్రయం కోసం.. భూములు కొల్లగొట్టి మా పొట్టలు కొట్టొద్దు

రాంపురం సచివాలయం వద్ద రైతుల నిరసన

శ్రీకాకుళం, నవంబరు 24 (నిఘా న్యూస్): ఒక ప్రక్క ప్రభుత్వం పలాస నియోజక వర్గంలో విమానాశ్రయం నిర్మించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వడి వడిగా అడుగులు వేస్తుంది, మరో ప్రక్క భూములు కోల్పోతున్న రైతులు విమానాశ్రయం పేరుతో మా పొట్టలు కోట్టొద్దు, వ్యవసాయమే ముద్దు అంటూ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం రాంపురం గ్రామ సచివాలయం వద్ద ఎయిర్పోర్ట్ వద్దు మా భూములే మాకు ముద్దు అంటూ రైతులు నిరసన తెలియజేసారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుసంఘం నాయకులు,ఆంధ్రప్రదేశ్ జీడీ రైతు సంఘం నాయకులు రైతులకు మద్దతు తెలిపారు. మందస,వజ్రపు కొత్తూరు మండలాల్లో ప్రభుత్వ భూమి కాకుండా రైతులకు చెందిన సుమారు వెయ్యి ఎకరాల భూములు విమానాశ్రయం నిర్మాణానికి కావాల్సివుంది.

మహాయుతి కూటమి విజయం సుపరి పాలనకు సంకేతం

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, నవంబర్ 24 (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి లో అనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎన్డీఏ కూటమి శ్రేణులు మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయం సాధించిన సందర్భంగా బాణా సంచా కాల్చి హర్షం వ్యక్త%శీ% చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని మహాయుతి కూటమి విజయం సాధించడం సుపరిపాలనకు సంకేతమని ఆయన అన్నారు. మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అందుకే మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయ కర్త రావాడ నాగు,అనపర్తి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ శివరామ కృష్ణం రాజు, తూర్పుగోదావరి జిల్లా టిడిపి తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గం ఎన్డిఏ నాయకులు, అనపర్తి మండలం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావును మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ కలిశారు. ప్రజల సమస్యలపై పోరాడాలని రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా కేసీఆర్ అన్నట్టు కార్పొరేటర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

-మల్కాజిగిరి, నవంబర్ 24 (నిఘా న్యూస్):

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని దవాఖానకు తరలించి ఆపదలో అండగా నిలిచారు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి. బాధితుడిని పరామర్శించి వివరాలు తెలుసుకుని ఆసుపత్రికి తరలించారు.

-పెబ్బేరు, నవంబర్ 24 (నిఘా న్యూస్):

రామచంద్రాపురం 112 డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో సుజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

-రామచంద్రాపురం, నవంబర్ 24 (నిఘా న్యూస్):

ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

రాయచోటి, నవంబర్ 24 (నిఘా న్యూస్): ఉమ్మడి జిల్లాల అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఆదివారం పట్టణం లోని వరిగ రోడ్డు,రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దేవకీ యశోద శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి పట్టణంలోని దుల్లవారి పల్లికి చెందిన నల్లమల వెంకటరామయ్య యాదవ్,నల్లమల పవన్ కుమార్ యాదవ్ రూ. 100116 చెక్కును శ్రీ దేవకీ యశోద కృష్ణలయం చైర్మన్ పదిలం జగన్నాథం యాదవ్ కి అందజేశారు.

నగరేశ్వరసామి ఏకాదశ

రుద్రాభిషేక మహోత్సవం

ప్రొద్దుటూరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): స్థానిక యర్రగుంట్ల రోడ్డు లోని వాసవీ సర్కిల్ సమీపంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఉద్యావనం (అమ్మవారిశాలతో)లో ఆదివారం శ్రీ నగరేశ్వరస్వామి వారికి ప్రీతికరమైన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము కార్యక్రమం ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 102 మంది ఆర్యవైశ్య సుహాసినులచే అమ్మవారికి అష్టోతర శతనామార్చన నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ నెల 26న.. ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు జాబ్ మేళా

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 24 (నిఘా న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఈ నెల 26న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో 100 ఫార్మసిస్ట్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. పూర్తి వివరాలకు 30.8247656356 పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్లు సంప్రదించాలి.

మాదకద్రవ్యాల విక్రితల అరెస్టు

కీసర సిఐ వెంకటయ్య

కీసర, నవంబర్ 24 (నిఘా న్యూస్): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలం బండ్లగూడ గ్రామంలోని ఠాకూర్ పరమధాం కాలనీలోని ఠాకూర్ పరంధాం కాలనీలోని బండ్లగూడలోని నివాస గృహంలో హెరాయిన్, మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోని, పంపిణీలో పాల్గొన్న ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేశారు. అక్రమ లాభం కోసం పదార్థం పంపిణీలో భాగంగా పట్టుబడ్డారు. వీరి విచారణలో వారు తమ అక్రమ సంపాదన కోసం అవసరమైన వినియోగదారులకు హెరాయిన్ డెలివరీ చేయడంలో నిమగ్నమై ఉన్నారని, రాజస్థాన్‌లోని వ్యక్తుల నుండి డ్రగ్‌ను స్వీకరించారని వారు వెల్లడించారు. మిగతా ఇద్దరు నిందితులు కమలేష్, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఓధవ్ నివాసి,దినేష్ కలియన్ దినేష్ కుమార్ రాహుల్ భాయ్ దినేష్ బిష్ణోయి విక్రమ్ భాయ్ మలానీ మనీష్ కుమార్, బ్యాండ్ విలేజ్, డోరిమన, బార్మర్ జిల్లా, రాజస్థాన్ పరారీలో ఉన్నారు. వీరి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులలో 10 గ్రాములు హెరాయిన్, శ్రీ తిరుపతి కొరియర్ ఖాళీ కవర్, స్టైండర్ బైక్, రిజిస్ట్రేషన్ నంబర్ టీఎస్ 08 జె హెచ్ 3713, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తున్నమని కీసర పోలీస్ స్టేషన్ సిఐ వెంకటయ్య తెలిపారు.

రేపు కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాల నిరసన ర్యాలీ

శ్రీకాకుళం, నవంబరు 24 (నిఘా న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక,రైతు,ప్రజాసంఘాల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నవంబరు 26న కలెక్టరేట్ల వద్ద ధర్నా జయప్రదంకై ఆల్ ట్రేడ్ యూనియన్స్,సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ఆదివారం బైక్ ర్యాలీని నిర్వహించారు.ఏఐకెయంయస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యస్.కె.యం జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో సాగే బైక్ ర్యాలీని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు జెండాను ఊపి ప్రారంభించారు.బైక్ ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ నుండి ఏడు రోడ్ల కూడలి,పాత బస్టాండ్, సూర్యమహల్ జంక్షన్ మీదుగా కాంప్లెక్స్ వరకు జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ తాండ్ర ప్రకాష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి సంకీర్ణ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చినా వారి విధానాల్లో మార్పు లేదని అన్నారు. కుక్కతోక వంకరని మరోసారి మోడీ ప్రభుత్వం రుజువుచేసుకుందని విమర్శించారు.ఎన్డీఎలో భాస్వామిగా ఉన్న తెలుగుదేశం,జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అదే విధానాలను అమలు చేస్తున్నాయని అన్నారు.సర్వ సంపదలను సృష్టించేది కార్మికవర్గానికి, ప్రజలకు తిండిపెట్టేది రైతాంగానికి,ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయన్నారు. మోడీ షా నేతృత్వంలోని బీజేపీ, దాని భాగస్వామ్య పార్టీలు కార్పొరేట్లకు

అనుకూలంగా వ్యవహరిస్తున్నాయన్నారు. గత 10 ఏళ్ళలో కేంద్ర బిజేపి కార్పొరేట్లకు రూ.19.28లక్షల కోట్ల రుణమాఫీ, పన్నురాయితీ,ప్రోత్సాహాల పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టిందని అన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్ తో సహా భారీపరిశ్రమలు, గనులు, సముద్రతీరాన్ని కారుచౌకగా కార్పొరేట్లకు బిజేపి ప్రభుత్వం కట్టబెడుతున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం లేదా మూసివేస్తాం అనే విధానాన్ని బిజేపి అమలుచేస్తున్నదని దుయ్యబట్టారు. ఈ సంవత్సరం బడ్జెట్లో 500 ప్రైవేటు కంపెనీలకు యాజమాన్యం ఇవ్వవల్సిన జీతాలు కేంద్ర ప్రభుత్వమే ఇంటర్న్ షిప్ పేరుతో కార్మికుడికి నెలకు రూ.5 వేలు ప్రోత్సాహకాలను అమలు చేస్తున్నదన్నారు. కార్మికులకు నెలకు ఇవ్వవల్సిన రూ.26వేల కనీసవేతనాన్ని ఇవ్వడంలేదన్నారు. సుప్రీంకోర్టు చెప్పినా అంగన్వాడీ,ఆశా, మధ్యాహ్నభోజన స్కీం కార్మికులను 'కార్మికులుగా' గుర్తించడం లేదనీ,కార్మికులు ఎంత కాలం పనిచేసినా పర్మినెంట్ చేయడం లేదని అన్నారు.29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా కేంద్రం మార్చిందని వివరించారు. బ్రిటిష్ పాలనా కాలానికి ముందు నుంచీ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సారాన్ని పిండి, కార్మికులను బానిసలుగా పనిచేయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. 2021లో ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ చారిత్రాత్మక పోరాట ఫలితంగా మూడు రైతు నల్ల చట్టాలు రద్దయ్యాయనీ కాని, డా.స్వామినాధన్ సిఫార్సు ప్రకారం రైతులకు సిం2ం50 శాతం సుత్రాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేయడంలేదన్నారు. లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఈ పాలకుల్లో చలనం లేదన్నారు. ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచి ఈ సంవత్సరం ఆరు కోట్ల మంది లబ్ధిదారులను తగ్గించిందనీ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కార్మిక వర్గాన్ని చీల్చాలని బిజేపి, ఆర్ఎస్ఎస్ నిరంతరం ప్రయత్నిస్తున్నాయనీ విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాసే దుర్మార్గమైన 4 లేబరు కోడ్లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేసారు. విశాఖస్టీల్ ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు పొందూరు చందర్రావు, పివోడబ్లూ జిల్లా అధ్యక్షురాలు ఎస్.కృష్ణవేణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, ప్రగతిశీల దళిత వేదిక జిల్లా నాయకులు బొమ్మాళి బాలకృష్ణ, నగర కన్వీనర్ ఆర్.ప్రకాశ్ నాయకులు, పి.గోపి, ఎమ్.రమణ, కేదారీశ్వరరావు, సుధాకర్, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

దమ్మపేట, నవంబర్ 24 (నిఘా న్యూస్): దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం దమ్మపేట మండలం నల్లకుంట గ్రామ శివారు దారా తాతారావు పామాయిల్ తోటలో దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం సభ్యులు, దమ్మపేట మండల పరిసర గ్రామ గౌడ పెద్దలు, మహిళలు, చిన్నారులు కులదైవమైన కాటమయ్యకి, వన సమారాధనలో భాగంగా ఉసిరి చెట్టుకి పూజలు నిర్వహించి, తదనంతరం నిర్వహించిన ఆటపాటల్లో పాల్గొన్నారు. చిన్నపిల్లల డాన్సులతో కోలాహలంగా, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులను ఉద్దేశించి గౌడ పెద్దలు తమ పిల్లలను చదివించుకోవాలని, జీవన వృత్తి అయిన కల్లు గీసే గౌడ కులస్తులకు ప్రస్తుతం కల్లు అమ్మకాలు లేక ఆర్థికంగా వెనకబడుతున్న కుటుంబాలను ఉద్దేశించి, జీవనోపాధి కై వ్యాపారాలను చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా వృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల గౌడ పెద్దలు ఇవి రమేష్, వంగ దామోదర్, పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మండల గౌడ పెద్దలు మద్దూరు వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట మండల గౌడ పెద్దలు కొనకళ్ళ కృష్ణ లక్ష్మీనరసు పానుగంటి చెన్నారావు, కొనకళ్ళ సత్యనారాయణ,దమ్మపేట మండల గౌడ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరావు, కేదాసి సత్యనారాయణ, పానుగంటి సత్యనారాయణ, పానుగంటి చిట్టిబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, నాయుడు రాధాకృష్ణ, మారగాని నాగేశ్వరరావు, నాయుడు సతీష్, కందిమళ్ళ వాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దయానంద్ నగర్ లో పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి, నవంబర్ 24 (నిఘా న్యూస్): గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని దయానంద్ నగర్ చిల్డ్రన్ పార్కును స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ తో కలిసి ప్ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దయానంద్ నగర్ ప్రజలు భిన్నత్వంలో ఏకత్వాన్ని తలపిస్తున్నారని, గౌతమ్ నగర్ ప్రజలకే కాకుండా మల్కాజిగిరి ప్రజలకు త్వరలోనే గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మించి ట్రాఫిక్ కష్టాలు తీరుస్తామని అన్నారు. ఈ సందర్భంగా దయానంద్ నగర్ పార్కు ఏర్పాటుకు కృషి చేసిన శివరాజ్ ను గుర్తు చేసుకుని రెండు నిమిషాల పాటు అందరూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్ర శేఖర్, రాము, పూర్ణ చంద్ర రావు గోవిందు కాలని వాసులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చలికాలంలో.. చిన్నారుల ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

శిశు వైద్య నిపుణులు డాక్టర్.నాగరాజ్

హైదరాబాద్, నవంబర్ 24 (నిఘా న్యూస్): చలికాలం చిన్నారుల ఆరోగ్య జాగ్రత్తలను అనుసరించి చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజ్ వెల్లడించారు. చలికాలంలో చిన్నపిల్లలకు నిమోనియా, ఫ్లూ జ్వరం, సంక్రమించడానికి ఆస్కారం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్. ఎం.ఓ డాక్టర్ వినాయక్ రావ్ ఆధ్వర్యంలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన చిన్నారులకు, ప్రజలకు తనతో పాటు, వివిధ విభాగాల వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య కార్యకర్తలు చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా అన్ని వ్యాక్సిన్లతోపాటు నిమోనియా నివారణ వ్యాక్సిన్ సకాలంలో తప్పనిసరిగా ఇప్పించాలని కోరారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూడాలన్నారు. దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతిరుమాల్ ముఖానికి అడ్డంగా ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. నవజాత శిశువులకు, చిన్నారులకు వెచ్చని ప్రదేశంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఉన్ని వస్త్రాలు ధరించడం ఉత్తమం అన్నారు. చిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారమే తీసుకోవాలని సూచించారు. తద్వారా చిన్నారులలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని స్పష్టం చేశారు. పుట్టిన నవజాత శిశువు నుండి మొదలుకొని ఆరు నెలల చిన్నారుల వరకు తల్లి పాలే త్రాగించడం శ్రేయస్కరమని గుర్తు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులలో దగ్గు, జలుబు వచ్చినప్పుడు పాఠశాలకు పంపక పోవడమే ఉత్తమమని తెలిపారు. వ్యాధి తగ్గిన తర్వాత పాఠశాలకు పంపాలని సూచించారు. చిన్నారులలో ఏ చిన్నపాటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే చిన్నపిల్లల వైద్య నిపుణులను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందాలని వెల్లడించారు.

విద్యా రంగంలో విశేషకృషి చేసిన రామకృష్ణకు సత్కారం

సంగారెడ్డి, నవంబరు 24 (నిఘా న్యూస్): కమ్మ సంఘం ఆధ్వర్యంలో 28వ కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమం హైదరాబాద్ లోని మియాపూర్ నరేన్ గార్డెన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీ.ఏ.సీ. చైర్మన్ అరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యా, సామాజిక రంగాలలో విశేష కృషి చేస్తున్న సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ (కె) పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.పొట్రు రామకృష్ణను కమ్మ సంఘం తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త చంద్రమౌళి, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని. బాబురావు, టెక్నాలజీ సర్వీసెస్ తెలంగాణ చైర్మన్ మన్నె సతీష్ కుమార్, ప్రముఖ కార్డియాలజిస్ట్ కోగంటి సుధీర్, ప్రముఖ వ్యాపారవేత్త పర్వతనేని గంగాధర్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త ఆవుల గోపాలరావు, బండి రమేష్, మువ్వ సత్యనారాయణ, మాదినేని సీతారామయ్య, పురకొండ జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో ప్రియాంక గాంధీ విజయోత్సవాలు

వేములవాడ, నవంబర్ 24 (నిఘా న్యూస్): వయనాడ్ ఉప ఎన్నికలలో భారీ మెజారిటీతో ప్రియాంక గాంధీ గెలువడంతో సంబరాలు జరిపిన ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయనాడ్ ఉప ఎన్నికలో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించాలని గతంలోనే రాజన్నను వేడుకున్నామని కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరున్న రాజన్న ఆశీస్సులతో ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో విజయం సాధించింది. ఈ నమ్మకంతో స్వామివారికి మొక్కులు తీర్చుకున్నాం అన్నారు. త్వరలోనే దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు ప్రియాంక గాంధీ వస్తారనే ఆశాభావంతో ఉన్నాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాజన్న ఆలయం నిర్లక్ష్యానికి గురైంది, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన పది నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో 127 కోట్ల రూపాయలు రాజన్న ఆలయానికి కేటాయించి, ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తుంది, ఇది కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం. ఇక గత పాలకుడు రమేష్ బాబు నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడిందనేది జగమెరిగిన సత్యం. ఈ క్రమంలోనే ఆయన వైఖరికి వ్యతిరేకంగా తాము అనేక పోరాటాలు చేసిన విషయం అందరికి తెలుసు. ముఖ్యంగా ఇక్కడే రాజన్న సాక్షిగా ఇదే వేదికగా భిక్షాటన కార్యక్రమం చేపట్టి రమేష్ బాబుపై ఒత్తిడి తీసుకువచ్చిన విషయం నాకు ఇప్పటికీ గుర్తుంది. వేములవాడ ప్రజలు దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలనకు స్వాగతం పలికారు. ఇదే క్రమంలో నియోజకవర్గ ప్రజలు విదేశీ పాలనకు ముగింపు పలికి, నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే, ఆది శ్రీనివాస్ కి పట్టం కట్టారు. శనివారం ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్ కి ప్రభుత్వం విప్ గా అవకాశం కల్పించి గౌరవించింది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు ఇతర మంత్రుల సహకారంతో విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ రాజన్న ఆలయం, పట్టణం, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనే సంపూర్ణ నమ్మకం కలుగుతుంది. అధికారం చేపట్టిన అతి తక్కువ సమయంలోనే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గంతో పాటు యావత్ రాష్ట్రమంతటా కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి కృషి చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ వివేక్, ఇమ్మడిశెట్టి విశాల్, నాగరాజు, రాజు, కిరణ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో పందుల మృతి

పందుల కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

రాయచోటి, నవంబర్ 24 (నిఘా న్యూస్): రాయచోటి పట్టణంలోని చిత్తూరు హైవే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్నటువంటి 11కేవీ విద్యుత్తు లైను తెగి పోవడంతో అక్కడే ఉన్న 16 పందులు మృతి చెందాయని వారి కుటుంబాలను ఆదుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి విద్యుత్ శాఖ అధికారులు పైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుకే విశ్వనాథ నాయక్ డిమాండ్ చేశారు. అందులో భాగంగానే పందులు మేపుకొని జీవనం సాగిస్తున్నటువంటి పందుల కుటుంబాలకు ప్రత్యామ్నాయంగా జీవనోపాధి కల్పించి వారి జీవితాలలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు.

మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ, నవంబరు 24 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో డిసెంబర్ 1న మాలల సింహ గర్జన జయప్రదం చేయాలని గోపరాజుపల్లి జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జై భీమ్ సేన అధ్యక్షులు మాట్లాడుతూ మాలల పై చేస్తున్న విమర్శలు మారాలంటే మనం సమైక్యంగా కదలాలని పిలుపునిచ్చారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో మాల జనాభా తక్కువ ఉందని దుష్ప్రచారం చేసి మాలలకు దక్కాల్సిన రిజర్వేషన్ల ఫలాలు దక్కకుండా చేసి అంచివేయాలని చూస్తున్నారు. డిసెంబర్ 1న జరగబోయే మాలల సింహగర్జన విజయవంతం చేయాలి మాలల ఐక్యత ఏందో నిరూపించాలని మాల ఐక్యత కాపాడాలని కోరారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

వరంగల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలో మహారాష్ట్రలో బిజెపి గెలుపు సందర్భంగా 42వ డివిజన్లో బిజెపి శ్రేణులు సంబరాలు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి విజయ డంకా మోగించిన సందర్భంగా ఆదివారం 42వ డివిజన్ శంభునిపేట జంక్షన్ లో శేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు అల్పాహార వితరణ, నరేంద్ర మోడీ చిత్రపటానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో విజయం సాధించడం శుభసూచకమని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాషాయ జెండా ఎగుర వేస్తుందని వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఎమ్మెల్యే, ఎం.పీ ఎలక్షన్లలో బిజెపికి 42వ డివిజన్లో భారీ మెగారిటీ తీసుకురావడం జరిగిందని తెలియచేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పతనాన్ని

చూసింది.ఇప్పుడు కేవలం 20 సీట్లలోపే రావడం కాంగ్రెస్ కు రాష్ట్ర ప్రజల్లో ఆదరణ తగ్గడానికి సూచిస్తుందని అన్నారు. ప్రధాని మోడీపై నమ్మకంతో మహారాష్ట్ర ప్రజలు బిజెపికి పట్టం కట్టారని అన్నారు. ప్రపంచమంతా భారతదేశం వైపు చూసేలా ప్రధాని మోడీ మన ఘనతను పెంపొందించారన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశ క్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకంతో మహారాష్ట్ర ప్రజలు, ప్రతిపక్షాల బూటకపు హామీలు నమ్మలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో శేర్ల అనిల్ కుమార్ సీనియర్ బిజెపి నాయకులు మోహనా చారి,చాపల నాగరాజు, దుబ్యాల.అశోక్, పి.చంద్రశేఖర్,చాపల సుధీర్, శేఖర్, బోయిని రాజు, పస్తం బిక్షపతి, పెద్దపల్లి సుకుమార్, కర్నే రవీందర్, మాదాసి. రాజు, కర్నే వాసుదేవ్,గందె. గోపి, శివరాత్రి వెంకన్న, శివరాత్రి సాంబయ్య, మహిళ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా భావనారాయణస్వామి కళ్యాణోత్సవం

శ్రీరామ్ నగర్, రామేశ్వరం వేదికగా సాగిన కళ్యాణం

పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

ప్రొద్దుటూరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): పద్మశాలీయుల కులదైవం భద్రావతి దేవి సమేత భావన్నారాయణ స్వామి వారికి కార్తీక మాస చివరి వారంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడవ రోజు లోక కళ్యాణార్థం స్వామి, అమ్మవారి కళ్యాణోత్సవం నిర్వహించారు. రామేశ్వరంలో స్థానిక రామేశ్వరం భద్రావతి భావనారాయణస్వామి ఆలయంలో పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం మహాశివునికి, భద్రావతి భావన్నారాయణస్వామికి, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరునికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం భద్రావతి భావన్నారాయణ స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిసుముహూర్తంలో కళ్యాణోత్సవాన్ని మంగళవాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. శ్రీరామ్ నగర్ లో.. స్థానిక దొరసానిపల్లె రోడ్డు లోని శ్రీరామ్ నగర్ లోని భద్రావతి భావన్నారాయణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి, అమ్మవారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం మూల విరాట్టులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్థం స్వామి,అమ్మవారి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎదురు కోళ్ళ మహోత్సవం అలరించింది. కార్యక్రమానంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. కన్నుల పండువగా గ్రామోత్సవం కాగా కళ్యాణోత్సవ కార్యక్రమం అనంతరం రాత్రి రామేశ్వరం, శ్రీరామ్ నగర్ పుర వీధులలో భద్రావతి దేవి సమేత భావన్నారాయణ స్వామి వారి ఉత్సవ మూర్తులకు కన్నుల పండువగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి, అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్): శాఖ పరమైన మరమ్మత్తులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల 25వ తేదీ సోమవారం 11 కెవి కళ్యాణ్ పురి ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ విద్యుత్ శాఖ ఏఈ. ఎం నిఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో జావిద్ నగర్, బ్యాంకు కాలనీ, ఇందిరానగర్, అంబేద్కర్ నగర్, సీతారాం కాలనీ, ఈస్ట్, నార్త్ కళ్యాణపురి, బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్ర కాలనీ, టీచర్స్ కాలనీ, అజ్మత్ నగర్, విశిష్ట ఎంక్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏ ఈ నిఖిల్ విజ్ఞప్తి చేశారు. హబ్సిగూడ సెక్షన్ పరిధిలో శాఖపరమైన మరమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల 25వ తేదీ సోమవారం 11 కెవి సైంటిస్ట్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏఈ వి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో సైంటిస్ట్ కాలనీ, జహీద్ నగర్, హబ్సిగూడ మెయిన్ రోడ్ చౌరస్తా నుండి ఎన్జీఆర్ఐ మెట్రో స్టేషన్ వరకు, నాగేంద్ర నగర్, సాయి ఎంక్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ గణేష్ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి బిందెసేవ

ప్రొద్దుటూరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): తొగటవీర క్షత్రియుల, దేవాంగుల కుల దైవం చౌడేశ్వరి అమ్మవారికి ప్రతి సంవత్సరం కార్తీక మాస చివరి ఆదివారం రోజు నిర్వహించే జ్యోతి మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పట్టణంలోని చౌడేశ్వరి నగర్, మేదరవీధి, వినాయకనగర్, విజయనగరం వీధి, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, హనుమాన్ నగర్, శ్రీరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయాలలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారి బిందెసేవ మహోత్సవాన్ని ఆలయ పుర వీధులలో నిర్వహించారు. రాత్రికి అమ్మవారి జ్యోతి మహోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.

నేడు కీసరలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలక్ట్రిసిటీ ఏఈ ఎస్.మురళీకృష్ణ

కీసర, నవంబర్ 24 (నిఘా న్యూస్): కీసర టౌన్ పరిధిలోని అరుంధతి కాలనీ, థియేటర్, గవర్నమెంట్ సర్వీసెస్, గుట్ట రోడ్డు, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, కీసర దయారా రోడ్డు, కీసర విలేజ్, కీసర వి ఆర్ ఆర్, కీసరగుట్ట, లక్కీ కాలనీ, మేడ్చల్ రోడ్డు, పోలీస్ స్టేషన్ రోడ్, పుడమి స్కూల్, మెయిన్ రోడ్డు, రామలింగేశ్వర కాలనీ గుట్ట రోడ్డు, ఎస్సీ బస్తి, స్నేహ కాలనీ, స్ట్రీట్ లైట్, వాణిగుడా, కాపుగూడ, సబ్ స్టేషన్లో రేపు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4:30. గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎస్ మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11కెవి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులలో భాగంగా అలాగే త్రీ కటింగ్ వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విన్నపాలను అర్థం చేసుకుని స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా ముదిరాజుల వన భోజనాలు

కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నిఘా న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వనభోజనాలు హెచ్ఎంటి గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఈటల ఫోన్ లైన్ లో ముదిరాజులకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కెపి వివేకానంద, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కార్తీక వనభోజనాలు మనలో ఐక్యతను సామాజిక స్పృహను పెంపొందిస్తాయన్నారు, గతంలో ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తనకు గుర్తుందన్నారు. ఖచ్చితంగా నా ఆధ్వర్యంలోని ముదిరాజులకు ఆత్మగౌరవ భవనానికి స్థలాన్ని కేటాయించి నా బాధ్యతను తీర్చు కుంటానన్నారు. అంతేకాకుండా ముదిరాజులు రిజర్వేషన్ల పరంగా ఎదుర్కొంటున్న బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చడం నా వంతు ప్రయత్నంగా అసెంబ్లీలో గొంతు వినిపిస్తానని ముదిరాజులకు మాట ఇవ్వడం జరిగింది. అనంతరం శ్రీశైలం గౌడ్ మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ముదిరాజులకు హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాట ఇచ్చి తప్పరంటూ నా వంతు ప్రయత్నం గా ముదిరాజులకు కచ్చితంగా భవన

నిర్మాణం కోసమే కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ ముఖ్య నాయకులు మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్, బిజెపి శేఖర్ యాదవ్, ఆకుల సతీష్ ముదిరాజ్ ,కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సారా శంకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ధమని కుమారస్వామి ముదిరాజ్, కే వెంకటేష్ ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, బిజెపి నాయకులు గరిగే శేఖర్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు దమ్మని శ్రావణ్ ముదిరాజ్, కోల రవీందర్ ముదిరాజ్, దుర్గయ్య ముదిరాజ్, వాసుదేవ్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, అరిగే సురేష్ ముదిరాజ్, బక్కని పాండు ముదిరాజ్, మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్, ఉమేష్ ముదిరాజ్, మానయ్య ముదిరాజ్, ధమని యశ్వంత్ ముదిరాజ్, తోడేటి సత్యం ముదిరాజ్, కుంట వేణు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్ జీడిమెట్ల, దొంతుల రమేష్ ముదిరాజ్, హరిబాబు ముదిరాజ్ కృష్ణవేణి ముదిరాజ్, పద్మ ముదిరాజ్, విజయలక్ష్మి ముదిరాజ్, ఆదిత్య ముదిరాజ్, రమేష్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బీడీ వర్కర్స్ సిఐటియు నూతన కార్యవర్గం

సిరిసిల్ల, నవంబర్ 24 (నిఘా న్యూస్): సిరిసిల్ల పట్టణంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్,రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కౌన్సిల్ ని ఆదివారం ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులుగా కడారి రాములు,అధ్యక్షులుగా కె.వి.అనసూయ, ఉపాధ్యక్షులుగా రేగుల. అనిత, గుమ్మడవెల్లి. మంజుల,ప్రధాన కార్యదర్శి అజ్జ వేణు,సహాయ కార్యదర్శి ఊసకోయల లక్ష్మి,దాసరి గీత,కోశాధికారి సుంకనపెల్లి శాంత, కార్యవర్గ సభ్యులు దాసరి. భాగ్య, గాజుల. లింగం, కోడం. ప్రమీల, తెలు.సరోజ, ఎల్లా.సత్తవ్వ,కౌన్సిల్ సభ్యులు వై లక్ష్మి, కట్ల.విజయ,కర్రె. పద్మ, ఫోన్సెట్టి. విమల,కొట్టే.గంగవ్వ,కొండ.ఈశ్వరి,కర్రె.రాజేశ్వరి,వేముల.ప్రమీల ను తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా 2 వ మహాసభ స్థానిక ఏఐటీయూసీ కార్మిక భవన్లో నిర్వహించడం జరిగిందని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బలరాజ్ బీడీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భోగ గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి సుతారి రాములు,డిప్యూటీ కార్యదర్శి ముక్రమ్ ,జిల్లా సిపిఐ కార్యదర్శి

గుంటి.వేణు గారు హాజరైనారు. ఈ మహాసభలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీడీ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని సమావేశానికి చందుర్తి, వేములవాడ, సిరిసిల్ల, టెక్స్టైల్ పార్క్ ల నుండి భారీ సంఖ్యలో బీడీ కార్మికులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

బలిజలు అన్ని రంగాల్లో రాణించాలి

రాయచోటి, నవంబర్ 24 (నిఘా న్యూస్): బలిజలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, విద్యారంగంలో ఉన్నత స్థాయికి చేరుకునే విద్యార్థులను ప్రోత్సహించాలని కులంలో ఆర్థికంగా వెనుకబడిన వారందరినీ ముందుకు తీసుకు రావడానికి అందరూ సహకరించాలని బలిజ సంఘం పీలేరు ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన, వనభోజన కార్యక్రమంలో నిర్వాహకులు కోరారు. అర్చకులు కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో పరమేశ్వరునికి అభిషేకం పూజా కార్యక్రమాలతో కార్తీకదీపం సమారాధన కార్యక్రమాన్ని బలిజ సంఘం పీలేరు వారు నిర్వహించారు. 1100 మందికి పైగా బలిజ కులస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని వనభోజన కార్యక్రమంలో ఒకరినొకరు పలకరింపులతో ఆనందంతో గడిపారు. ముఖ్యంగా యువత మహిళలు అధిక స్థాయిలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పీలేరు మండలంలోని, ఇతర ప్రాంతాల్లో ఉన్న బలిజ కులస్తుల కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో విచ్చేసిన వారందరినీ వివిధ రంగాల వారీగా వేదిక మీద ఆహ్వానించి పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నిర్వాహకులు పోతంశెట్టి రమేష్ వి.రామచంద్ర పసుపులేటి

లక్ష్మీకిర బండారు నాగేంద్రప్రసాద్ జ్ఞానం హరీష్ బోయల్ల మధు బాలిశెట్టి మనోహర్ ఎర్రం శెట్టి వెంకటరమణ శెట్టి సుబ్రహ్మణ్యం యర్రమరెడ్డి మధు నాగిశెట్టి జగన్ కనజం కృపాల్ కణజం శంకరబాబు శెట్టి శివ దూది నరేష్, ఆత్మకూరు రెడ్డప్ప మోకాటి సుబ్బయ్య సురేష్ కుమార్ , సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా గన్న ప్రభాకర్ బెజవాడ దినేష్ కోలామణి డాక్టర్ మల్లికార్జున పివి రమణ డిష్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న... అయ్యప్ప స్వామి ఆలయంలో లక్షార్చన

ఆలయ చైర్మన్ కొవ్వూరు రమేష్ రెడ్డి

ప్రొద్దుటూరు, నవంబర్ 24 (నిఘా న్యూస్): పట్టణంలోని పెన్నా నది తీరాన వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో డిసెంబర్ 1న లక్షార్చన మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ అధ్యక్షులు కొవ్వూరు రమేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న లక్షార్చన పూజలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా 30 వేల మందికి అన్నదానం కార్యక్రమ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దాదాపు 10 క్యూ లైన్లు ఏర్పాటు చేసి, మహిళలకు, పురుషులకు విడివిడిగా ప్రసాదం అందిస్తామని వివరించారు. అలాగే డిసెంబర్ 12న సాయంత్రం నాలుగు గంటల నుండి స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుండి అమ్మవారి శాల మీదుగా గ్రామోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీపాలతో స్వామివారి వెంట వచ్చేందుకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అదేరోజు రాత్రి శివాలయంలో మహిళలకు ప్రత్యేకంగా అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప, అమృతేశ్వర స్వామి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు టంగుటూరి మారుతి ప్రసాద్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, కార్యదర్శి నటకల సతీష్, కోశాధికారి వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి బచ్చు నంద కిషోర్, నిచ్చినమెట్ల సుధీర్ కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వాహనం ఢీ కొని యువకుడికి గాయాలు

కాన్వయి అపి వైద్యులతో మాట్లాడిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

వేములవాడ, నవంబర్ 24 (నిఘా న్యూస్): వేములవాడ డివిజన్ లోని రుద్రంగి మండలకేంద్రంలో బస్టాండ్ ముందు మహేంద్ర తార్ వాహనం ద్విచక్రవాహనం ఢీ కొనగా బైక్ పై ఉన్న మహ్మద్ ఉమార్ కు తీవ్రగాయాలయ్యాయి.స్థానికులు గమనించి గాయాలపాలైన యువకుడిన కారులో ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.రుద్రంగి మీదుగా వెళ్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రమాద స్థలంలో కాన్వాయ్ అపి వివరాలు అడిగి తెలుసుకుని గాయాలపాలైన యువకుడిని నిమ్స్ ఆసుపత్రికి తరలిస్తే అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తానని చెప్పారు. డివైడర్లపై కట్టిన ఫ్లెక్సీ లతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ములములుపుల వద్ద కట్టిన ఫ్లెక్సీల వల్ల వాహన దారులు చూపు తిప్పుకోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

దమ్మపేటలో ఘనంగా యాదవ వన సమారాధన

దమ్మపేట, నవంబర్ 24 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో దమ్మపేట మండల అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం రోడ్ లో జరిగిన ఈ యాదవ వనసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యాదవ జిల్లా సంఘం అధ్యక్షుడు కౌడగాని పరమేష్, రాష్ట్ర గోకుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నాగ సీతారాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యాదవ వన సమారాధనలో ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు చేసిన అనంతరం గోపూజ నిర్వహించి,యాదవుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో హాజరైన యాదవులంతా కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవులంతా ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, సుమారు 2వేల మందితో వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు చెవుల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు చిన్నం రామకృష్ణ, జిల్లా యాదవ సంఘం నాయకులు అల్లాడి పుల్లారావు యాదవ్, దొడ్డకుల రాజేశ్వరరావు యాదవ్, దొడ్డకుల గోపాలరావు యాదవ్, తుమ్మ రాంబాబు యాదవ్, జోనుబోయిన శ్రీనివాసరావు యాదవ్, ఎర్రగొర్ల రాధాకృష్ణ యాదవ్, మారుబోయిన హరిబాబు యాదవ్, అడ్వకేట్ భవాని కృష్ణ యాదవ్, రాచూరి వేణుగోపాలరావు, తాళ్ల శంకర్రావు, తాళ్ల వెంకటేశ్వరరావు, పాకిరం ధనుష్, ఓరుగంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే సీసీఎస్ లక్ష్యం

కాలనీ సంఘాలతో సీసీఎస్ సమావేశం

కాప్రా, నవంబర్ 24 (నిఘా న్యూస్): గడిచిన నాలుగేళ్లుగా చర్లపల్లి కాలనీల సమాఖ్య(సీసీఎస్) పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది. డివిజన్ పరిధిలోని కాలనీ సంఘాల సభ్యులు ఒక్కటై సీసీఎస్ వేదికను ఆదివారం శివసాయినగర్ కాలనీలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చర్లపల్లి కాలనీ సంక్షేమసంఘం పేరుతో అధికారికంగా జనం సమస్యలను వెలుగులొకి తీసుకొస్తూ పరిష్కారానికి బాటలు వేయబోతున్నారు. ఈక్రమంలో సీసీఎస్ గ్రూపు లో ప్రజలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కొరితే బెదిరింపులకు సైతం పాల్పడ్డారనే అభిప్రాయాలను సమావేశంలో సభ్యులు వాపోయారు. ఇకపై బెదిరింపులు, అడ్డంకులు ఎదురైనా సమస్యలు పరిష్కారం చూపే వరకు సీసీఎస్ ఐక్యత, పోరాటం ఆగేది లేదన్నారు. ఏకగ్రీవంగా చర్లపల్లి కాలనీల సమాఖ్య నూతన కార్యవర్గం చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షునిగా ఎంపల్లి పద్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా సురకంటి సత్తిరెడ్డి, గంప కృష్ణ, శ్రీనివాస్ నాయక్, కటుకూరి బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈగ ఉమారాణి, కోశాధికారి సింగిరెడ్డి నరసింహారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా వెంకట నరసింహారెడ్డి, యావపురం రవి, సారా వినోద్ కార్యవర్గం సభ్యులుగా లంక దాసరి సుధాకర్, పెంటేష్ లో ఎన్నికయ్యారు.

గవర్నర్ను కలిసిన హేమంత్

ఈనెల 28న ప్రమాణస్వీకారం

ఝార్ఖండ్, నవంబర్ 24 (నిఘా న్యూస్): నవంబర్ 28న ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కొద్దిసేపటి క్రితం గవర్నర్ సంతోష్ గంగ్వార్ ను కలిసిన హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. ఝార్ఖండ్లో జేఎంఎం ఆధ్వర్యంలోని ఇండియా కూటమి 56 స్థానాల్లో విజయం సాధించడం తెలిసిందే.

కురుమ సంఘం ఆధ్వర్యంలో... దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

బాలాపూర్, నవంబర్ 24 (నిఘా న్యూస్): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చందన చెరువు కట్టపై మీర్పేట్ కార్పొరేషన్ కురుమ సంఘం అధ్యక్షుడు సిద్దాల మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని తమ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య, సిద్దాల పద్మ అంజయ్య, సిద్దాల లార్డ్స్ బీరప్ప, సిద్దాల మౌనికను ఎమ్మెల్యే సబిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రజాకార్ల దుర్మార్గాలపై వీరోచితంగా పోరాడిన ధైర్యశాలి దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు. కురుమలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఆర్కాల భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు క్యామ మల్లేష్, కార్పొరేటర్లు ఏనుగుల అనీల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, ఉయ్యాల నవీన్ గౌడ్, మదారి సురేఖ రమేష్, దోమలపల్లి రాజ్ కుమార్, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు సిద్దాల భరత్, షెల్వోజీ బొడ్డు ధన్ రాజ్, బాల్రాజ్ కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటులో ముందడుగు

విశాఖపట్నం, నవంబర్ 24 (నిఘా న్యూస్): విశాఖలో రైల్వే జోన్ కార్యాలయం ఏర్పాటుకు కీలక అడుగు పడింది. జోనల్ కార్యాలయం నిర్మాణానికి రైల్వే శాఖ టెండర్లు పిలిచింది. 9 అంతస్తులు రెండు సెల్లార్ పార్కింగ్ ఫ్లోర్లతో కలిపి మొత్తం 11 అంతస్థులో భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఏపీలో కూటమి సర్కార్ వచ్చాక 53 ఎకరాలు భూమిని రైల్వే శాఖకు అప్పగించింది. దాంతో జోన్ కార్యాలయ నిర్మాణానికి టెండర్లు ప్రక్రియ షురూ అయింది. వి శాఖలో నిర్మించే ఈ కార్యాలయాన్ని రూ 149.16 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.

ఏఆర్ డైరీలో సిట్ అధికారుల తనిఖీలు

తిరుమలలో కల్తీ నెయ్యి కేసు వేగవంతం

తిరుమల, నవంబర్ 24 (నిఘా న్యూస్): తిరుమలలో కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు అధికారులు వేగవంతం చేశారు. తమిళనాడులోని ఏఆర్ డైరీలో సిట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. టీటీడీకి గతంలో నెయ్యి సరఫరా చేసింది ఏఆర్ డైరీనే. ఏఆర్ డైరీ నెయ్యిలో కొవ్వు ఉన్నట్లు ఎన్ డిడి బి నివేదికలో తేలింది. నేటి సోమవారం తిరుపతికి సిట్ బృందం చేరుకోనుంది.

ప్రభుత్వ స్థలాల్లో.. నిర్మాణాలకు అనుమతులు..!

- ఐదెండ్లుగా ఊరును వదలని అవినీతి జలగ
- కలెక్టర్ ఆదేశాలను లెక్కచేయ్యని జప్తి నాచారం పంచాయితీ కార్యదర్శి
- ఇలాంటి అధికారి మాకు వద్దంటున్న గ్రామస్థులు

సిద్దిపేట, నవంబర్ 24 (నిఘా న్యూస్): గత ఐదెండ్లకు ముందు జప్తి నాచారం గ్రామానికి ఎంతోమంది పంచాయితీ కార్యదర్శులు బదిలీపై వచ్చారు. ఉన్నన్ని రోజులు బాధ్యతగా విధులు నిర్వహించుకొని పోయేవారు, కాని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు ప్రేరేపించి అనుమతుల పేరుతో బాధ్యతలను మర్చి వేలల్లో దండుకొంటూ లక్షలు సొమ్ము చేసుకున్న పంచాయితీ కార్యదర్శులు ఇప్పటి వరకు జప్తి నాచారం గ్రామానికి అలాంటి అధికారులు రాలేదు. ప్రస్తుతం ఉన్న పంచాయితీ కార్యదర్శి జప్తి నాచారం గ్రామంలో ఐదెండ్లుగా ఇక్కడే పాతుకుపోయి అనుమతుల పేరుతో బాధ్యతలను మర్చి వేలల్లో దండుకొంటూ లక్షలు సొమ్ము చేసుకుంటుందని ఆరోపణలు ఉన్నాయి. ఈ అవినీతి అధికారి మా గ్రామానికి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రతి పనిలో జలగాల పట్టి అభివృద్ధి నిధులను అప్పుడు ప్రజా ప్రతి నిధులతో కలిసి పిల్చుకు తాగడమే కాకుండా ఇప్పుడు కూడా అదే తరహాలో అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు తెరాలేపుతుంది. ఈ మహిళా పంచాయితీ అధికారిని చూస్తే అమాయకురాలుగానే కనిఎ స్తుంది కాని అవినీతిలో చిత్ర విచిత్రల లీలాలను చూపించే ఈ పంచాయితీ కార్యదర్శి బండారన్ని గ్రామంలోని కొంతమంది పౌరులు సహ, చర చట్టం ద్వారా బయట పెట్టి కమిషన్ ముందు దోషిగా నిలబెట్టడంతో శిక్ష తప్పదనే ముందుస్తుగా, తమ వ్యక్తి గత వివరాలను కమిషన్కు తెలియజేసి సానుభూతి పొందింది. రుజువైన ఆరోపణలను గమనించిన కమిషన్ మొదటి తప్పుగా బావించి, మరోసారి పునరావృతం ఐతే క్షమించబడదని హెచ్చరించినా ఈ అవినీతి కార్యదర్శిలో మార్పురాలేదు. అదే దొరణిలో వ్యవహరిస్తూ గ్రామస్థులపై పోలీసులకు పిర్యాదులు చేసి బెదిరింపులకు గురించేసిన సంఘటనలు కూడా లేక పోలేదంటున్న ప్రజలు. 131/అ సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో మాజీ సర్పంచ్ సోదరులు ఒకరు ప్రభుత్వ ఉద్యోగస్తులు వారు అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే చర్యలు తీసుకోవలసిన పంచాయితీ కార్యదర్శి చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది. కారణం అప్పుడు అధికార ప్రతినిధిగా ఉన్న మాజీ సర్పంచ్ తో కలిసి 32 లక్షల నిధులను దోచుకుతినడంలో బలపడిన అవినీతి బంధం కనుకే, వారు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలవైపు కన్నెత్తి కూడా చుసిన పాపన పోలేదని బలమైన ఆరోపణలు ఉన్నాయి. కనుక గ్రామంలోని కొంతమంది ప్రజలు అక్రమ నిర్మాణాలపై ప్రజా వాణిలో ఫిర్యాదులు చేసేంత వరకు అక్రమ నిర్మాణ దారులకు నోటీసులు ఇవ్వని పంచాయితీ కార్యదర్శి, ప్రస్తుతం నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంది. అంతే కాకుండా అక్రమ నిర్మాణ దారులకు రాత్రి సమయంలో పనులు పూర్తి చేసుకొమ్మన్ని ఉచిత సలహాలను ఇచ్చి సహకరిస్తునట్లు బలమైన ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతధికారులు సమగ్ర విచారణ చేపట్టి పంచాయితీ కార్యదర్శిపై శాఖ పరమైన చర్యలు తీసుకోని మరొ పంచాయితీ కార్యదర్శిని నియమించాలని కోరుతున్న ప్రజలు.

పత్తిపాక రిజర్వాయర్... నిర్మాణానికి రైతులు సహకరించాలి

రిజర్వాయర్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యేలు

ధర్మపురి, నవంబర్ 24 (నిఘా న్యూస్): ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యేలు విజయ రమణరావు,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పర్యటించారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,విప్ లక్ష్మణ్ కుమార్ కు మండల నాయకులు స్వాగతం పలికారు. నూతనంగా నిర్మించనున్న పత్తిపాక రిజర్వాయర్ కి సంబంధించిన స్థలాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యేలు,ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు.రిజర్వాయర్ కి సంబందించి ఇరిగేషన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014 సంవత్సరం కి ముందు మన ప్రాంతానికి నీళ్ళు ఇస్తామని హామీ ఇచ్చి గత పాలకులు మర్చిపోయారన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన హరీష్ రావు రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని చేయలేదన్నారు. మేడారం రిజర్వాయర్ ధర్మారం మండలానికి గుండెకాయవంటిదని, రిజర్వాయర్ ఏర్పాటు వల్ల ఇటు ధర్మపురి నియోజకవర్గంతో పాటు పెద్దపెల్లి, రామగుండం నియోజక వర్గంలోని ప్రాంత రైతులకు సాగునీరు అందుతుందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎలక్షన్ లో ఇచ్చిన మాట ప్రకారం పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తామని మంత్రి అన్నారు. పత్తిపాక, మల్లాపూర్ చుట్టూ ఇతర గ్రామాలకు సాగు నీరు అందించాలన్న ఉద్దేశంతో విప్ లక్ష్మణ్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సిఎం దృష్టికి, మంత్రి ఉత్తంకుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రైతాంగానికి సంబంధించి విషయం కాబట్టి వెంటనే స్పందించి రిజర్వాయర్ కి సంబంధించిన ప్రాథమిక పనులను ప్రారంభించాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చామన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే సుమారు10 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది అన్నారు. స్థల సేకరణకు సంబంధించి నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష, ఇరిగేషన్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, ఏఎంసి మాజీ చైర్మన్ కొత్త నరసింహులు, మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య,మాజీ సర్పంచ్ బద్దం సుజాత రెడ్డి,మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి,పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎదుల్ల అంజయ్య ఆకుల రాజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్లో శ్రీ నిమిషంబికా అమ్మవారిని దర్శించుకొని నూతన క్యాలెండరును ఆవిష్కరించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చీరాల నర్సింహ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
– బోడుప్పల్, నవంబర్ 24 (నిఘా న్యూస్):

నంద్యాల ఎంపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వెల్లడి

నంద్యాల, నవంబర్ 24 (నిఘా న్యూస్): ప్రజల సమస్యలు విని వాటిలో ఫోన్ ద్వారా అయ్యేవాటిని అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, మరికొన్ని దరఖాస్తులు ఆయా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. ఆదివారం నంద్యాల బొమ్మల సత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో ప్రజల సమస్యలు పరిష్కరించాలన్న ప్రజా ధర్బార్ నిర్వహించాలని నిర్ణయం ఎంపీ శబరి తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. నాలుగు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలందరి నుంచి వినతులు తీసుకొని ఆయా శాఖల అధికారులకు ఎంపీ ద్వారా అందజేసి వాటిని పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు తమ సమస్యలు వినతి పత్రం ద్వారా నంద్యాల ఎంపీ కార్యాలయంలో త్వరలో జరిగే (గ్రీవెన్స్) ప్రజాదర్బార్లో అందించవచ్చని, వాటి పరిస్కారం కోసం ఎంపీ శబరి పనిచేస్తారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయ కుమార్, శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పిటీసీ నాగేశ్వరావు, కోడూరు సంజీవరెడ్డి, అజయ్, గణపం పుల్లారెడ్డి, 32వార్డు టీడీపీ ఇంచార్జి కొండబోయిన శ్రీనివాస్ రావు, రైల్వే బోర్డు సలహా కమిటీ సభ్యుడు శ్రీనివాస యాదవ్, రవిబాబు, నాగేశ్వరరెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య నేరవాడ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జర్నలిస్టుల క్రీడలు

ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

తిరుపతి, నవంబర్ 24 (నిఘా న్యూస్): నిత్యం వార్తలు సేకరణలో తల మునుకలై ఉండే జర్నలిస్టులు తిరుపతి కేంద్రంగా జరిగిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్ మ్యాచ్లో జర్నలిస్టులందరూ ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. తిరుపతి అగ్రికల్చరల్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ మ్యాచ్ పోటీలు ప్రారంభానికి తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర నలుమూలల నుంచి అన్ని ఉమ్మడి జిల్లాల నుంచి విచ్చేసిన స్పోర్ట్స్ జర్నలిస్టులు ప్రతి ఒక్కరిని పేరు పేరున పరిచయం చేసుకున్నారు.సాయి సుధా మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అదినేత్రి డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో బిజీగా ఉండే పాత్రికేయులు, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం తరచూ క్రీడ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడల వలన ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు.కోస్తా,రాయలసీమ, ఉత్తరాంధ్ర జట్టుల మధ్య రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి. రాయలసీమ జట్టు పై ఫైనల్ లో విజయం సాధించిన ఉత్తరాంధ్ర జట్టు శ్రీవారి కప్పు ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. క్రీడల ముగింపు కార్యక్రమానికి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సుకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు గౌరవ నాయకులు బొల్ల సతీష్, ఓబులం ప్రసాద్, వేణుగోపాలరావు, తలారి రెడ్డప్ప,తలారి నాగలింగస్వామి, ప్రకాష్, సురేంద్ర, అజయ్ ఇండియన్, నాగవర్ధన్, విజయ్, జగదీష్, పద్మనాభం, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సుమారు 60 మంది స్పోర్ట్స్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి ఎన్సిసి శిక్షణ పొందాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ

శ్రీకాకుళం, నవంబరు 24 (నిఘా న్యూస్): దేశంలో ప్రతీ విద్యాసంస్థల్లో ఎన్.సి.సి.ఒక నిర్బంధ భాగం కావాలని,దేశానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో చక్కని ఆలోచనతో ప్రతీ ఒక్కరూ విధిగా విద్యార్థి జీవితంలో ఎన్.సి.సి లో చేరాలని శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ పిలుపునిచ్చారు. దేశంలో గతంకంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్.లకు మంచి రోజులు వచ్చాయని అన్నారు.నేషనల్ క్యాడేట్ కోర్ 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ రేపటి పౌరుల్లో క్రమశిక్షణ, సేవాభావం,దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్.లు ఎంతో తోడ్పడతాయని అన్నారు.ప్రపంచంలో అతిపెద్ద యూనిఫాం ఉన్న యువజన దళముగా ఎన్ సిసి ప్రసిద్ధి గాంచిందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల సంభవించే సమయంలో కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎన్ సి సి విద్యార్థులు అందించే సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఎన్ సి సి అధికారి మరియు లెఫ్టినెంట్ కర్నెల్ డాక్టర్ వై. పోలినాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, శాసఫు జోగినాయుడు, పీజీ గుప్తాసింహాద్రి వేణుగోపాల్, ఎస్.సంజీవరావు జి. లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడేక్కడ?

- ఏదేని సంఘటన జరిగితేనే హడావిడి తరువాత అంతా గప్ చుప్
- పలు హోటళ్ళలో కుళ్ళిన మాంసం పందికొక్కులు జిల్ల పురుగుల దర్శనం
- అంబర్ పేటలోని హోటళ్లలో రాజ్యమేలుతున్న అపరిశుభ్రత
- కల్తీ ఆహారం తిని రోగాల పాలవుతున్న జనం

అంబర్పేట, నవంబర్ 24 (నిఘా న్యూస్): జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ -16 పరిధిలోని కొన్నిహోటళ్లు, టిఫిన్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు స్వీట్ షాపుల యజమాన్యాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఇక్కడ ఫుడ్ సేఫ్టీ అధికారుల నిఘా లేకపోవడంతో అపరిశుభ్రత రాజ్యమేలుతుంది. గత కొంత కాలంగా ఆహార పదార్థాలు, తినుబండారాలలో ఈగలు, దోమలు, బొద్దింకలు ప్రత్యక్షమవుతున్నాయి. కొన్ని హోటల్స్ నిర్వాహకులు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సైతం భోజన ప్రియులకు అందిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన సర్కిల్ ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడ కనిపించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే అధి కారులు ప్రత్యక్షమై ఫుడ్ శాంపిల్స్ ను సేకరించి, హడావిడి చేసి నోటీసులు ఇస్తున్న, ఆ తర్వాత చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతుంటే, అంబర్ పేట సర్కిల్ పరిధిలోని ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఒకపక్క అపరిశుభ్రత, మరోపక్క క్వాలిటీ లేని ఫుడ్ ప్రజలు తినాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు అంటున్నారు. ఈ నాసిరకం, అపరిశుభ్రమైన ఆహార పదార్థాలను తిన్న కస్టమర్లు ఫుడ్ పాయిజనింగ్ కుగురై, రోగాల పాలవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆరు నెలల క్రితం గోల్నాక గంగానగర్లోని అగర్వాల్ స్వీట్ హౌస్ లో కలుషితమైన కచోరీలు తిన్న ఓ కుటుంబం వాంతులు, విరోచనాలతో ఆసుపత్రి పాలైందని వారు గుర్తు చేశారు. అలాగే చే నెంబర్ లోని షర్టన్ హోటల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు జరిపిన తనిఖీల్లో ఫ్రిడ్జ్లో ఉంచిన కుళ్లిపోయిన మాంసం లభ్యమైనదని వారు తెలిపారు. అగర్వాల్ స్వీట్ హౌస్ ను అధికారులు సీజ్ చేసిన కొద్ది కాలానికే అది తెరుచుకొని యధా విధిగా వ్యాపారం సాగుతుందని వారు తెలిపారు.షర్టన్ హోటల్ పై ఇంతవరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అంబర్ పేట సర్కిల్ -16 పరిధిలోని హోటళ్లు, టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలోని కిచెన్లు, వాష్ రూమ్స్లో పరిశుభ్రత లోపించి దుర్గంధంతో ఈగలు, దోమలు,పందికొక్కులు దర్శనమిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై సర్కిల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతికి, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కనీసం వారు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని పేర్కొంటున్నారు. ఏదైనా సంఘటన జరిగి పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు ప్రత్యక్షమై హడావిడి చేస్తున్నారని, ఆ తర్వాత

వాటిపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచడం లేదని వారు అంటున్నారు. ఈ క్రమంలోనే ఇక్కడి హోటళ్లు, టిఫిన్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని పలువురు విమర్శించారు. ఇప్పటి కైనా జిహెచ్ఎంసి కమిషనర్,ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com